



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 43 | ది. 15-5-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 43 | Date : 15-5-2026 | Friday | Pages : 8 | Rs.1/- |




# నూతన కోర్టు హాల్ ప్రారంభోత్సవం



**తిరువూరు,మే 14 (వార్తాప్రభ) :** తిరువూరు కోర్ట్ హాల్ నందు సెకండ్ రెండవ అదనపు అడిషనల్ కోర్టును ప్రారంభించిన–హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి చీకటి మానవేంద్రనాథ్ రాయ్, అనంతరంజ్యోతి ప్రజ్వలన చేశారు జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయమూర్తులు బట్టు దేవానంద్,వెనుతూరుమల్లి గోపాల కృష్ణారావు, కిరణ్మయి మండవ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టల గోపి, నూజివీడు 15th అడిషనల్ జిల్లా న్యాయమూర్తులు డి. సత్యవతి, జీ.వాణి, సబ్ జడ్జ్ కే.శ్రావణి, తిరువూరు కోర్టు న్యాయమూర్తులు ఏ సింధూర, కె.సూర్యతేజ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంకురాత్రి జనార్దన్ రావు.పాల్గొన్న బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాదులు.

# పురపాలక ఉపాధ్యాయుల సమస్యల కోసం రాష్ట్ర స్థాయి ధర్నా కు సిద్ధం

## –డాక్టర్ డి శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు, డెమొక్రటిక్ పిఆర్టియు

**విజయవాడ, మే 14 (వార్తాప్రభ) :** పుర పాలక ఉపాధ్యాయుల సమస్యలు అనేక సావంత్సరాలు గా పెండింగ్ లో ఉన్నాయి. న్యాయ బద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఉపాధ్యాయ సంఘాలతో కలసి రాష్ట్రస్థాయి ధర్నాకు సిద్ధం గా ఉన్నామని త్వరలోనే భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటిస్తామని డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను అన్నారు.విజయవాడలో డెమొక్రటిక్ పిఆర్టి యు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఉపాధ్యాయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అర్బన్ మండల విద్యా శాఖాధికారి గా పోస్టులను ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న జి.పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ పాఠశాల ల లో బోధనేతర సిబ్బంది పోస్టులను సమగ్ర శిక్ష ద్వారా కాంట్రాక్ట్ పద్ధతి నియామకం చేయాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా పరిషత్, ప్లస్ టూ ఏర్పాటు చేసినట్లు అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ ప్లస్ టూ ఉన్నత పాఠశాల లను ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేసి అర్హులైన ఉపాధ్యాయుల కు పి జి టిలు గా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.పట్టణ ప్రాంతం లో బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా చదువుకునే మున్సిపల్ పాఠశాల ల బలోపేతం చేయటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు పై సమస్యల పరిష్కారం కోరుతూ కలసి వచ్చే మున్సిపల్ ఉపాధ్యాయ సంఘాలతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమానికి సిద్ధమవుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్ రెడ్డి, పి.అన్నపూర్ణ, ప్రసాద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి శిరీష. నాగిని గౌరవ సలహాదారు లు ఎస్ శ్రీనివాస రావు రిటైర్డ్ సంఘ నాయకులు, సత్యనారాయణ రెడ్డి. సిహెచ్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు




# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ సంచాలకులు కృష్ణమోహన్ ఆకస్మిక తనిఖీ





**విజయవాడ, మే 14 (వార్తాప్రభ) :** ఏపీ పబ్లిక్ లైబ్రరీస్ సంచాలకులు ఏ కృష్ణమోహన్ గురువారం గ్రంథాలయామాలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ వేసవి శిక్షణ శిబిరాలను ఉపయోగించుకూని వారి అభివృద్ధికి తగ్గట్టుగా జ్ఞానాన్ని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ వేసవి శిక్షణ తరగతుల్లో వివిధ సెక్షన్లలో నైపుణ్యం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు వేసవి శిక్షణ ముగింపు రోజు ఇదే వేదికపై ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను ఇస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ అంశాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారి నేర్చుకున్న ప్రతిభను కొనియాడారు . వివిధ అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్స్ ని అభినందించారు. వివిధ రకాల క్రాఫ్ట్ డ్రాయింగ్ చేసిన విద్యార్థులు సంచాలకుల వారికి చూపించగా వారి ప్రతిభకు పిల్లల్ని మెచ్చుకొని బహుమతులను అందజేశారు. నిర్వాహకురాలు రమాదేవి చాలా బాగా నిర్వహిస్తున్నారని రమాదేవిని సంచాలకులు కృష్ణమోహన్ అభినందించారు.

# అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీరుతుంది



**తిరువూరు,మే 14 (వార్తాప్రభ) :** తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు శ్రావణి దంపతుల తనయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్లో ఈరోజు అన్నదానం నిర్వహించిన అనంతరం సామాన్యుడల వారితో కలిసి భోజనం చేసిన డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు శ్రావణి దంపతులు ఈ కార్యక్రమంలో డాక్టర్ బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# భూసారాన్ని అభివృద్ధి చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత: ఏ డీ ఏ ఎన్. మోహన్ రావు




**గుంటూరు, మే 14 (వార్తాప్రభ) :** రైతులు రసాయనిక ఎరువులు అధికంగా వాడుట వలన భూములు సారవంతం కోల్పోయి, చవుడు బారుతున్నాయని దీని నివారణకు రైతులు పచ్చిరొట్ట ఎరువులయిన జీలుగ, జనుము, పిల్లిపెశర విత్తనాలు వేసుకుని, పైరు 45 రోజులపుడు కలియ దున్నాలని గుంటూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు అన్నారు. గురువారం పెదకాకాని మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం లో ధాత్రి మాత బచావో అభయాన్ కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టతో పాటు సూపర్ ఫాస్పేట్ ఎరువును వేసుకున్నట్లయితే భూమి బాగా గుల్లబారి, సారవంతం అవుతుందన్నారు . ఈ సందర్భంగా రైతులకు ఎరువుల వాడకంపై, వాటి యొక్క మోతాదుపై, ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వేయాలో ,రైతులు ఎంత వేస్తున్నారు అనేదానిపై అవగాహన కల్పించారు . ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా జీలుగ,జనుము పిల్లి పెసర మొదలైన పచ్చి రొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సబ్సిడీ పై జీలుగ కేజీ 80 రూపాయలకు, జనుములు కేజీ 77 రూపాయలకు, పిల్లి పెసర కేజీ 98రూపాయలకు ఇవ్వబడుతుంది.కనుక రైతు సోదరులందరూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నేల సారాన్ని పెంచుకోవాలని కోరుకునే ప్రతి రైతు పచ్చిరొట్ట పంటలు వేసి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధించడంలో కీలకపాత్రను పోషించి పంటల ఉత్పాదకతను మెరుగుపరచడంలో గణనీయమైన పాత్ర పోషించాలని కోరినారు. మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్ మాట్లాడుతూ ఇన్పుట్ డీలర్లు రైతులకు ఎరువులను, పంటల వారీగా, విడతల వారీగా ఇవ్వాలని తెలిపారు, ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువుల కొరత లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలంలోని రైతు సోదరులు, ఇన్పుట్ డీలర్లు మరియు, గ్రోమోర్ మేనేజర్,పిఎసిఎస్ సీఈవోలు,వెంకటేశ్వరరావు, కిషోర్ మరియు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

- ఈనెల 19వ తేదీ లోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్న వ్యవసాయ అధికారి సూరిబాబు

**జి.కొండూరు,మే 14 (వార్తాప్రభ) :** రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయ నున్నట్లు జి కొండూరు మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు గురువారం ప్రకటనలో తెలిపారు.చిన్న సన్నకారు, మరియు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం రాయి తీతో యంత్ర పరికరాలు అందజేయటం జరుగుతుందన్నారు.5 ఎకరాలు పైబడిన పెద్ద రైతులకు 40శాతం రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతు 19 మే 2026 లోపు www. eseed.ap.gov.iw/FMµµ వెబ్సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. యంత్ర పరికరాల కోసం ఆన్లైన్ లో నమోదు చేసుకునే రైతులు సొంతభూమి కలిగి ఉండాలని కౌలు చేసే రైతులు గత మూడు సంవత్సారాలలో కనీసం మూడు సీజన్లో ఈక్రాప్ నందు నమోదు అయ్యి ఉండాలని,2024-25 సంవత్సరంలో ఈ పథకం ద్వారా సబ్సిడీ పొందిన వారు అర్హులన్నారు.ఒక ఫ్యామిలీలో ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులని,ఈ నెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకున్న రైతులకు జిల్లా స్థాయిలో లాటరీ విధనం ద్వారా అర్హులను ఎంపిక చేయటం జరుగుతుందన్నారు.ఎంపిక చేసిన రైతులు రైతు ధర చెల్లించి వ్యవసాయ యంత్ర పరికరాలు పొందవచ్చు అని తెలియజేశారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు






**పెనుగంచిప్రోలు,మే 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఏసీబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వి వి సత్య నారాయణ బృందం ఆధ్వర్యంలో గురువారం తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఒక కోటి 21 లక్ష 66, 859 నిధులు దుర్వినియోగం అయినట్లు డి.ఎల్.పి. ఓ జి ఎల్ ఎన్ వి రాఘవన్ జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టర్ కు గతంలో నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు గురువారం పెరుగంచిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయాన్ని శోధించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ జి ఎల్ ఎన్ వి రాఘవన్, జగయ్యపేట్ట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు, మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు లగడపాటి ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జి శ్యామ్ కుమార్, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కె వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ, వెంకమ్మ, పోతురాజు జాతర మహోత్సవాల్లో పాల్గొన్న కూటమి నాయకులు....



**కృత్తివెన్ను,మే 14 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను పంచాయితీ గుడిదిబ్బ పల్లెపాలెం గ్రామములో గురువారం శ్రీ శ్రీ శ్రీ పెద్దింట్లమ్మ వెంకమ్మ పోతురాజు అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. గత 11 రోజులుగా ఈ జాతర మహోత్సవాలను నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా కృత్తివెన్ను మండల కూటమి నాయకులు జాతర ముగింపు రోజున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల టిడిపి అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు పిన్నింటి రత్తయ్య సురగాని బ్రహ్మం పి నరసింహారావు తాతయ్య, బి నీలాజలం వట్టికూటి విశ్వేశ్వరరావు చేకూరి భాస్కరరావు బాధిత నాగబాబు రాంబాబు చిదంబరం బెజవాడ జనార్ధన్ ఏ పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కానుమోలు శాఖ గ్రంధాలయం నందు వేసవి శిక్షణ తరగతులు



**హనుమాన్ జంక్షన్,మే 14 (వార్తాప్రభ) :** కానుమోలు శాఖ గ్రంధా లయం నందు వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మరియు మొక్కల పెంపుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాల వారికి మనం అందించే మంచి సూచన అని చిన్నప్పటి నుంచే మొక్కలు పెంపకం అలవాటుగా చేసుకోవాలి, ప్రతి విద్యార్థి తోటి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని ,అలాగే ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని, మన వాడి పారేసే ప్లాస్టిక్ సముద్ర తీర ప్రాంతాలకు చేరుతాయని నిత్యం ఎన్నో అందమైన ప్రాణులు ఆవాసం ఏర్పాటు చేసుకుని సముద్రంలో జీవిస్తూ ఉంటాయని, వాటిని ప్లాస్టిక్ పెనుభూతం రూపంలో ప్రమాదం పొంచి ఉందని, ఈ ప్లాస్టిక్ వల్ల ప్లాస్టో కోసిస్ అనే వ్యాధి వస్తుందని, దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికులందరూ సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే పథకాలను పొందండి - లేబర్ ఆఫీసర్ నసరత్ జహా



**పెనుగంచిప్రోలు,మే 14 (వార్తాప్రభ) :** 2026 మార్చి 1 నుండి బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే పథకాలను(సహజ మరణం,కాన్పు, మ్యారేజి, మట్టి ఖర్చుల) అమలు చేయించుకోవాలని జగ్గయ్యపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీమతి షేక్ నసరత్ జహా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. గురువారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) పెనుగంచిప్రోలు కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులందరూ తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాలని, పేర్లు నమోదుకాని కార్మికులందరినీ బోర్డులో నమోదు చేసుకొని పథకాలు పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కార్మికుల సందేహాలకు సమాధానాలు చెప్పారు.పని చేసేటప్పుడు వేసవి కాలంలో ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మీ ఇతర సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటేశ్వరావు మాట్లాడుతూ బోర్డులో 2019 నుండి పెండింగ్లో ఉన్న క్లయిములన్నీ పరిష్కారం చేయాలని,గతంలో ఉన్న పథకాలన్నిటిని కొనసాగించాలి.ఇంకా కార్మికులకు వైద్య సదుపాయం ,స్కాలర్షిప్, పెన్షన్ సౌకర్యాలు వంటి సంక్షేమ పథకాలు ప్రకటించాలని కోరారు. దానికోసం కార్మికులు భవిష్యత్తులో అందరూ ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పెనుగంచిప్రోలు మండల కన్వీనర్ దారా నాగేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహారావు, తిరుపతిరావు, గోపాలరావు, వెంకట్రావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో మినీ మహానాడు


- నియోజకవర్గ మహానాడుకు తరలివచ్చిన జిల్లా నాయకులు





**నందిగామ,మే 14 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక శ్రీకరం ఫంక్షన్ హాల్ నందు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమాన్ని మహోన్నతంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ సాగర్ ఎడమ కాలువ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ, కేడిసిసి చైర్మన్ ఎన్ రఘురాం, నియోజకవర్గ సమన్వయకర్త బచ్చుల రాజా మరియు స్థానిక శాసనసభ్యురాలు సౌమ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు వ్యక్తులు ప్రసంగించారు. ముఖ్యంగా గతంలో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరణించినట్లయితే వారి మట్టి ఖర్చులకు ఇచ్చే 30 వేల రూపాయలు నగదును తిరిగి కల్పించ వలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి జాతీయ తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి విన్నవించవలసిందిగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల చైర్మన్ కోగంటి బాబు, నందిగామ మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు తమ్మినేని జోల ప్రసాద్, నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ అభిమాన సంఘ జిల్లా రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


# అంగన్వాడీ కేంద్రం -3 ను పరిశీలించిన ఎం.పి.డి.ఓ.



**పెనుగంచిప్రోలు,మే 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామం లోని అంగన్వాడీ 3వ సెంటర్ కు మండల అభివృద్ధి అధికారిని జి. శ్రీను పంచాయతీ కార్యదర్శి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు హాజరు తగ్గుటకు గల కారణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఫుడ్ మెనూ ప్రకారం వంట చేశారా లేదా అని చూచి, స్టాక్ నాణ్యతను, నిల్వలను పరిశీలించారు. పిల్లల చేత రైమ్స్ ను చెప్పించడం తో ఎంపీడీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, అంగన్వాడీ కేంద్రం టీచర్ సీత పాల్గొన్నారు...

# జీతాలు రాక లబో దిబో అంటున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

## –మంత్రులను కలిసి విన్నపం



**పెడన,మే 14 (వార్తాప్రభ) :** వైద్య శాఖలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందికి గత 11 నెలలుగా జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించాలంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బందరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వీరు పనిచేస్తున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం వీరు జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర కేపీ సారధి లను కూడా కలసి విన్నవించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. సమస్య పరిష్కారం ప్రభుత్వం వద్ద ఉందని అధికారులు అంటున్నారు. ఔట్సోర్సింగ్ లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆప్కాస్ ఏర్పాటు చేసింది. ఈ ఉద్యోగులు ప్రభుత్వ జాబితాలో చేరినట్లుగా కనిపించడం లేదు. ఇదే విషయాన్ని ఆపకోస్ అధికారులు కూడా చెప్తున్నారు. అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించబడిన వీరిని ఉద్యోగులు జాబితాలో చేర్చేందుకు ఇంకా అనుమతి రాలేదని వారు అంటున్నారు. ప్రభుత్వం అధికారుల మధ్య సమన్వయ లోపంతో వీరు వీధిన పడ్డారు. రేయింబవళ్ళు చాకిరీ చేస్తున్నా జీతాలు అందకపోవడంతో వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే ప్రభుత్వం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ







| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 43 | ది. 15-5-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 43 | Date : 15-5-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# ఖనిజాలకు విలువ జోడింపుతో అదనపు ఆదాయం

- పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ టూల్స్
- 2026-27 ఏడాదికి రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యం
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టే ప్రయత్నాలను ముమ్మరం చేయడంతోపాటు... రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని... వీటి ద్వారా మరింత ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. శాఖల వారీగా ప్రభుత్వానికి సమకూరుతోన్న ఆదాయాలపై చర్చించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖల అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సొంత ఆదాయాలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే...2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ. 33,679 కోట్లు, గనులు శాఖ నుంచి రూ.10,300 కోట్లు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం మేర వృద్ధి నమోదైనట్టు చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి అనుగుణంగా పని చేస్తున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలి. పొరుగు రాష్ట్రాల ఆదాయాలను విశ్లేషించి మన రాష్ట్రంలోనూ సొంత ఆదాయం పెంపునకు కృషి చేయాలి. ప్రతీ ఆదాయార్జన శాఖ పూర్తి సామర్థ్యంతో పని చేయాలి. ఆదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. పెట్టుబడులు వస్తున్నప్పుడు టాక్స్ రెవెన్యూ పెరగాలి. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయి. ఆదాయ లక్ష్యాలను చేరుకోవాలి. ఈవీ వాహనాల వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలి. సంప్రదాయ వాహనాల స్థానే ఈవీలను ప్రోత్సహించాలి. రిజిస్ట్రేషన్ శాఖలో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలి. 22ఏ లాంటి భూ వివాదాలు పరిష్కారం అయితే రిజిస్ట్రేషన్ ఆదాయాలు పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో 42 రోజుల్లో 38 శాతం మేర ఆదాయంలో గ్రోత్ ఉంది. ఇది శుభపరిణామం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**గ్రోత్ సెంటర్లుగా జిల్లాలు...** "పెట్టుబడులన్నీ సాకారమైతే ఆదాయాలు పెరుగుతాయి. కేంద్ర సహకారంతో పాటు సొంత ఆదాయాలను పెంచుకునేలా సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రస్తుత పెట్టుబడులకు అనుగుణంగా జీవీఏ, ఆదాయాలు పెరగాలి. ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. మొత్తంగా 30 శాతం ఆదాయం వృద్ధి నమోదు అయ్యే అవకాశం ఉంది. వ్యవస్థల్లో వినూత్నమైన విధానాలను అమలు చేయటం ద్వారా ఆదాయాలను పెంచుకోవచ్చు. జిల్లా యూనిట్ గా గ్రోత్ రేట్ లక్ష్యాలను సాధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యాలను సులువుగా సాధించే అవకాశం ఉంటుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో లక్ష్యాలను మనం అంతా కలిసి సాధిద్దాం.

# నీట్-యూజీ 2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్?

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్,మే 14 (వార్తాప్రభ) :** నీట్-యూజీ 2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష రద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమ పిల్లలను నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్? అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన "ది పేపర్ లీక్ డికేడ్" శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజి రద్దు అయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్ రద్దు నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## పబ్లిక్ నోటీసు

నా క్లయింటు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, కానుమోలు స.రి.వారి యిలాకా, బాపులపాడు గ్రామ డోర్ నెం. 5-137రు కాపురస్థులు తమిరి (లేటు) వీరాచారి గారి కుమారుడు అయినా తమిరి వెంకట శివప్రసాద్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటు యీదిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కృష్ణాజిల్లా, గుడివాడటౌన్, బాపూజీనగర్, డోర్ నెం. 1-515రు కాపురస్థురాలు అయినా మేడేపల్లి ప్రసాద్ గారి భార్య 1) మేడేపల్లి సరళకుమారి మరియు కృష్ణా జిల్లా, గుడివాడ టౌన్, నైజాంపేట, షాదీఖానా, డోర్ నెం.1-295రు కాపురాస్తురాలు అయినా పడమట (లేటు) దుర్గారావు గారి భార్య 2) పడమట సౌదారాణి గార్ల వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై విక్రయ అస్వాదీనపు ఎగ్రిమెంటు పొందియున్నారు. సదరు ఆస్తి 1,2 వారలకు తమ తల్లి గారైన కోనాల మరియమ్మ గారు ది. 17.06.2011న వ్రాసిన వీలునామా ప్రకారం ది.05.12.2015న మరియమ్మ గారి మరణానంతరం సదరు ఆస్తి సంక్రమించినది. దర్మిలా 1,2 వారలు తమ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. కావున అట్టి ఆస్తిపై ఎవరికైనా వారసత్వపు హక్కులు గానీ, క్రయ విక్రయాలు గానీ, తనఖాలు గానీ, కోర్టు తగాయిదాలు గానీ, ఎటాచ్‌మెంట్లు గానీ, ఇతరాత్ర ఏవిధమైన అభ్యంతరములు గానీ వున్న యెడల యీ ప్రకటన తేదీ నుండి 10 రోజులలోపు వ్రాతపూర్వక ఆధారములతో తెలుపగలరు. అట్లు ఏ విధమైన అభ్యంతరములు రాని యెడల సదరు ఆస్థి నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ పొందగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండు చేయజాలవు అని యిందుమూలంగా తెలియజేయటమైనది.

**ఆస్థిషెడ్యూలు:** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, కానుమోలు సబ్ రిజిస్ట్రారు వారి యిలాఖా, బాపులపాడు గ్రామ పంచాయితీలో చేరిన బాపులపాడు తాలూకు రీ. సర్వేనెం. 91రు దాఖలా ఏక ప్రతిగా గల చ. గ. 551ల ఖాళీ నివేశ్నన స్థలమునకు గల హద్దులు : **తూర్పు :** పంచాయితీ బజారు, **దక్షిణం :** బండ్లమూడి రాణి వగైరాల స్థలం, **పడమర :** నరహరశెట్టి సుబ్బారావు గారి స్థలం. **ఉత్తరం :** కాకాని కృష్ణమూర్తి గారి స్థలం

ఇట్లు

**వై.వెంకట్రామయ్య నాయుడు**

**అడ్వకేట్, సెల్ : 98489 86040**

మచిలీపట్నం

ది. 14.05.2026.

## చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?: జగన్



**అమరావతి, మే 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జగన్ హెచ్చరించారు.

## పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా, మంగళగిరి, మునగాలవారి వీధి, డోరు నెం.9-317 కాపురస్తుడు మునగాల బాలకృష్ణ గారి కుమారుడు మునగాల కళ్యాణ్‌కుమార్ అను నేను ది.22-03-2024న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎక్స్4877648 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్‌ను తీసుకొని హైదరాబాద్‌కు వెళ్లుటకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, కృష్ణలంక వైపు వచ్చియుండగా ది.25-04-2026వ తేదీన జారిపడిపోయినవి. సదరు పాసుపోర్టును ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినయెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.


**సెల్ నెం. 7093484877**

# రాయలసీమ ఇకపై రక్షణ సీమ

- సీమకు భారీగా డిఫెన్స్ ప్రాజెక్టులు
- రూ.15,803 వేల కోట్లతో
- ఏ.ఎం.సి.ఏ. ప్రాజెక్టుకు పుట్టపర్తిలో శంకుస్థాపన
- డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ
- శుక్రవారం రక్షణ మంత్రితో భూమి పూజ చేయనున్న సీఎం చంద్రబాబు



**అమరావతి, మే 14 (వార్తాప్రభ) :** రాయల సీమ రతనాల సీమ... ఇది చరిత్ర. ఉద్యాన సీమ... ఇది వర్తమానం. రక్షణ సీమ... ఇది భవిష్యత్. ఇరిగేషన్, హార్టీకల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ డెవలప్మెంట్ జర్నీలో మరో కీలక రంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశ రక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకతను చాటుకోనుంది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లాలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏ.ఎం.సి.ఏ.) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ-డీఆర్డీఏ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నారు. పుట్టపర్తిలో జరగనున్న ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టును సుమారు రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో, 650 ఎకరాల్లో ఈ రూపుదిద్దుకోనుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్. ఇందులో స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అత్యాధునిక ఏవియానిక్స్ వంటి హంగులతో యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు... టెస్టింగ్ కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అలాగే, ఈ ప్రధాన ప్రాజెక్టుకు అనుబంధంగా వచ్చే ఇతర యూనిట్ల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 400 ఎకరాలు కేటాయించింది. వీటితో పాటు కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా భారతదేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఆ మేరకు పెట్టుబడులు భారీ ఎత్తున రానున్నాయి. మొత్తంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేందుకు ప్రభుత్వం గ్రౌండ్ ప్రిపేర్ చేస్తోంది. దీంట్లో భాగంగా డ్రోన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఏ.ఎం.సి.ఏ. ప్రాజెక్టుతో పాటే డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ. 4145 కోట్ల పెట్టుబడులు, 6071 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. వీటిల్లో మడకశిరలో రెండు ప్రాజెక్టులు, దొనకొండ, నెల్లూరుల్లో ఒక్కో ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మిగిలిన 8 డ్రోన్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లా డ్రోన్ సిటీలో నిర్మాణాలు చేపట్టనున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా సుమారు రూ. 5 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు వివిధ సంస్థల నుంచి ప్రభుత్వం ఎంఓయూలు కుదుర్చుకోనుంది.



# ఎడిటోరియల్

## షిప్పుల్లో ఏంటీ వైరస్‌ల గోల? మొన్న హంటా.. నేడు నోరో..

విహారయాత్ర అంటే సముద్రపు అలల మీద హాయిగా తేలిపోవాలి కానీ, ఇలా వైరస్‌ల మధ్య క్వారంటైన్ అవ్వడం ఏంటి? మొన్న చూస్తే 'హంటా వైరస్' అని ఎలుకల చుట్టూ తిరిగారు, ఈరోజు చూస్తే 'నోరోవైరస్' అంటూ ఆహారం మీద పడ్డారు. అసలు ఈ మధ్య కాలంలో లగ్జరీ షిప్పులు విహార నౌకలా లేక వైరస్‌లకు హోటల్లా అనే అనుమానం రాక మానదు. ఐర్లాండ్ నుంచి బయలుదేరిన 'యాంబిషన్' షిప్‌లో 1,700 మంది ఇప్పుడు ఆ సముద్రం మధ్యలోనే క్వారంటైన్ అవ్వాల్సి రావడం నిజంగా విచిత్రమైన పరిస్థితి. హంటా వైరస్ వర్సెస్ ఎలుకలు: మొన్నటికి మొన్న హంటా వైరస్ కలకలం రేపినప్పుడు అందరూ షాక్ అయ్యారు. ఎందుకంటే అది ఎలుకల ద్వారా వస్తుందని తేలింది. 'ఒకరి నుండి ఒకరికి సోకదు.. ఎలుకలు లేకుండా చూసుకోండి చాలు' అని అధికారులు సింపుల్‌గా చెప్పేశారు. అంటే, కోట్లు పెట్టి కట్టిన లగ్జరీ నౌకల్లో మనతో పాటు ఎలుకలు కూడా ఫ్రీగా షికారు చేస్తున్నాయన్నమాట! ఎలుకలు ఉండకూడదని రూల్ ఉన్నా, అవి ఎక్కడో ఒకచోట దూరి ప్రయాణికులకు 'వైరస్ ను గిఫ్ట్' గా ఇస్తూనే ఉన్నాయి. ఇది మరీ వెరైటీ: ఇక ఇప్పుడు వచ్చిన నోరోవైరస్ కథ వేరు. ఇది ఎలుకల దాకా వెళ్లక్కర్లేదు.. మనం తినే తిండి, తాగే నీరు కలుషితమైతే చాలు, విపరీతమైన వాంతులు, విరేచనాలతో ముప్పుతిప్పలు పెడుతుంది. 'యాంబిషన్' షిప్‌లో 90 ఏళ్ల వృద్ధుడు చనిపోవడంతో సీన్ సీరియస్ అయ్యింది. ఇక 50 మందికి పైగా సింప్టమ్స్ రావడంతో అధికారులు షిప్‌ను ఫ్రాన్స్‌లో ఆపేశారు. తిండి దగ్గర జాగ్రత్తగా లేకపోతే సముద్రం మధ్యలో చుక్కలు కనిపిస్తాయని ఈ వైరస్ ప్రయాణికులకు గుర్తు చేస్తోంది షిప్పుల్లో ఈ 'వింత' ఏంటి?: అసలు నౌకల్లో ఇలాంటి వైరస్ గోల ఏంటి అని ఆశ్చర్యం కలగక మానదు. అయితే లాజిక్ సింపుల్.. వేల మంది ప్రయాణికులు ఒకే చోట, క్లోజ్డ్ ఏరియాలో రోజుల తరబడి ఉండటం వల్ల చిన్న ఇన్ఫెక్షన్ వచ్చినా అది దావాగ్నంలా అందరికీ పాకుతుంది. ఇక వంట గదిలో చిన్న పొరపాటు జరిగినా, ఎక్కడో ఒక మూల ఎలుక దూరినా.. ఇక అంతే సంగతులు! ఇప్పుడు లగ్జరీ అని మురిసిపోవాలా లేక లోపల వైరస్‌లు ఉన్నాయని భయపడాలా అర్థం కాని పరిస్థితి. మొత్తానికి షిప్పుల్లో ప్రయాణం అంటే ఇప్పుడు లైఫ్ జాకెట్లతో పాటు శానిటైజర్లు, సొంత తిండి పొట్లాలు కూడా పట్టుకెళ్లాలేమో అనిపిస్తోంది. హంటా పోయి నోరో వచ్చినా.. మూల కారణం మాత్రం పరిశుభ్రత లోపమే అని అధికారులు మొత్తుకుంటున్నారు. విహారయాత్రలు విషాద యాత్రలుగా మారకముందే షిప్ కంపెనీలు మేల్కొంటే మంచిది. లేదంటే షిప్పులంటే జనాలకు భయం పుట్టడం ఖాయం!

## క్రీడా సంస్కృతితో ఆరోగ్యవంతమైన సమాజం

**- వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రీడా సంస్కృతి ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణానికి ఉపయోగ పడుతుందని.. క్రీడలను ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 50 సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంపులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరుగుతున్న క్రీడల శిబిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. చిన్నారులతో కలిసి ఆటలాడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి శిక్షణ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. చిన్నారులు, యువత మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితం కాకుండా క్రీడల వైపు కూడా అడుగులు వేయాలని సూచించారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలనే ఉద్దేశంలో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 27 క్రీడా విభాగాల్లో కోచింగ్ క్యాంపులు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**ఆత్మకూరు మే 14 (వార్తాప్రభ)** రాజుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వివిధ రకాల హోమాలు అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు బంధుమిత్రులు పరిసర గ్రామాల ప్రజలు తరలి రావడంతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# విజయవాడను పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడను పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం నగర పర్యటనలో భాగంగా ఎన్టీఆర్ కాలనీ, వెటర్నరీ కాలనీ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, ఫిలిం కాలనీ, భారతి నగర్, గురునానక్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్యం, రహదారుల పరిస్థితి, మరుగుదొడ్ల నిర్వహణ, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తక్షణమే తొలగించాలని సూచించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా శానిటేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.ప్రజా మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అన్ని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా అవసరమైన మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు.అలాగే విజయవాడను "గుంతలు లేని నగరం"గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. రహదారులపై ఎక్కడైనా గుంతలు కనిపించిన వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు.నగరంలో నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. నిర్మాణ వ్యర్థాలను తప్పనిసరిగా ఎక్సల్ ప్లాంట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కూటమి చేస్తున్న అభివృద్ధి చూసే అందరి చూపు టిడిపి వైపు- ఎంపీ చిన్ని

- పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్న నేతలు
- వైసీపీ నుండి టిడిపిలోకి 100 మంది పైగా మైనారిటీ నేతలు
- టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ప్రోద్బలంతో ఊపందుకున్న చేరికలు
- పశ్చిమ నియోజకవర్గం లో మరింత బలం గా టిడిపి
- కండువా కప్పి నేతలను పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ చిన్ని
- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీర సీనియర్ టిడిపి నాయకులు బొప్పన భవ కుమార్






**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎన్టీఆర్ భవన్ పార్లమెంట్ కార్యాలయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి 100 మంది మైనారిటీ నాయకులు వైసిపి పార్టీని వీడు టిడిపి కండువా కప్పుకోవడం జరిగింది. కూటమి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం శుభ పరిణామం అని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న అన్నారు. మైనారిటీల పక్షపాతి మైనారిటీల పెద్దదిక్కు ఈ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే అని నాయుడు నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా అన్నారు. వైసీపీ నుండి టిడిపిలోకి వచ్చిన నేతలను ఎంపీ చిన్ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. పార్టీలో చేరేందుకు వివిధ పార్టీల నుండి ఇప్పటికే ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు అభివృద్ధిని చూసి ఇంతమంది ఒక్కసారిగా పార్టీలో చేరాలనుకోవడం శుభ పరిణామం అని ఎంపీ చిన్ని తెలియజేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో పార్టీని బలోపేతశీ చేయడమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని గ్రూపు రాజకీయాలకు ఎలాంటి అవకాశం లేదు అని తెలియపరిచారు పార్టీ అభివృద్ధి ప్రభుత్వ పనితీరు చూసే ఇతర పార్టీ నుండి స్వచ్ఛందంగా టిడిపి వైపు నేతలతో చూస్తున్నారని చిన్ని అన్నారు.జీవో 30 ప్రకారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని సుమారు 45 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరాలని చర్యలు ముమ్మరం చేసినట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు చేపట్టేలా కార్యచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు విజయవాడ నగరానికి సంబంధించిన అనేక విషయాలు సమస్యలపై ముఖ్యమంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వం కూడా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సాధించిందని ఎంపీ అన్నారు రాష్ట్రంలో అపోహలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అలాగే అమరావతి అభివృద్ధి పరులు శరవేగంగా దూసుకెళ్తున్నాయని అమరావతిని రాష్ట్ర రాజకీయ పరిపాలన కేంద్రంగా తీర్చిదిద్దరమే లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ హబీబ్, తస్లీమ్ భాను, షేక్ నయీమ్, వీరబాబు, సత్యం,దుర్గారావు షేక్ బాషా లక్ష్మి మల్లి బాజీ షేక్ హనీఫ్ ,షేక్ మునీర్ సల్మాన్, సాయి పాల్గొన్నారు

# టీడ్కో గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి

**బ్యాంకు రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి**

**బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ బ్యాంకర్లతో టీడ్కో గృహాల రుణాల మంజూరు మరియు నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో టీడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం వేగవంతంగా పూర్తయ్యేందుకు బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.టీడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. కాంట్రాక్టర్లు చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, వారు పూర్తి చేసిన పనుల మేరకు ఇన్‌స్టాల్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు. ఇలా చేయడం ద్వారా గృహ నిర్మాణాలు వేగవంతమై, ప్రజల సొంతింటి కల త్వరగా నెరవేరుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావడానికి బ్యాంకులు, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుణాల మంజూరు ప్రక్రియను సరళతరం చేయాలని సూచించారు.అదేవిధంగా లబ్ధిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించి గృహాల నిర్మాణాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వివాదాల సామరస్య పరిష్కారానికి "సమాధాన్ సమారోహ్" ప్రత్యేక లోక్ అదాలత్.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి.**



**మచిలీపట్నం మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా వివాదాల సామరస్య పరిష్కారానికి నిర్వహిస్తున్న "సమాధాన్ సమారోహ్" ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమై ఆగస్టు 21, 22, 23 తేదీల వరకు కొనసాగనుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి తెలిపారు. చివరగా లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపింది.సుప్రీంకోర్టు ఎదుట పెండింగ్‌లో ఉన్న వివిధ మేటర్స్ ను సామరస్య పూర్వకంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.న్యాయవాదులు, కక్షిదారులు చురుకుగా పాల్గొని వివాదాల పరిష్కారానికి సహకరించాలని కోరారు.పార్టీలు భౌతికంగా గానీ, ఆన్లైన్ ద్వారా గానీ హాజరుకావచ్చని తెలిపారు. కేసు వివరాలను గూగుల్ ఫారం ద్వారా పంపవచ్చని, దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ మే 31, 2026గా నిర్ణయించారు. గూగుల్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ గూగుల్ ఫారం సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లో కూడా అందుబాటులో ఉంది.సహాయం కోసం వన్ స్టాప్ సెంటర్ (వార్ రూమ్) సంప్రదింపు నంబర్లు 011-23112428, 011-23112528 అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి కోరారు.

# ఆకాశవాణి పోటీల్లో కేబీఎన్ కి బహుమతులు



**విజయవాడ పశ్చిమ మే 14:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆకాశవాణి ప్రారంభమై 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా విజయవాడ ఆకాశవాణి కేంద్రం నిర్వహించిన వివిధ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నట్టు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి చెప్పారు. గురువారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 'జాతి నిర్మాణంలో ఆకాశవాణి పాత్ర' అంశంపై వ్యాసరచన, '90 సంవత్సరాల ఆకాశవాణి ప్రస్థానం' అంశంపై వక్తృత్వం పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. వ్యాస రచన తెలుగు విభాగంలో కె.పూజిత, బి.త్రివేణి; ఇంగ్లిషు విభాగంలో సిహెచ్.కౌశిక్, కె.హేమ వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారని, వక్తృత్వం ఇంగ్లీషు విభాగంలో కె.శ్రావణి, ఎం.శ్రీ త్విష; తెలుగు విభాగంలో కె.పూజిత, వై.ప్రవల్లిక వరుసగా మొదటి రెండు బహుమతులు గెలుచుకున్నారని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్ రమేష్, కళాశాల ప్రజ్ఞ క్లబ్ కన్వీనర్ వి.రవికుమార్, అధ్యాపకులు జి.కిశోర్ బాబు, వి.పవన్ కుమార్ రెడ్డి విజేతలను అభినందించారు.

# పర్యావరణ హిత జీవనమే భావితరాలకు భద్రత

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు పూర్తిగా చెక్ పెట్టాలి
- స్వచ్ఛతలో విజయవాడను అగ్రస్థానంలో నిలబెట్టాలి
- ప్రజలకు ఉచితంగా గుడ్డ సంచులు పంపిణీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశముందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేసి పర్యావరణహితమైన గుడ్డ సంచులను ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఉదయం నిర్వహించిన నగర పర్యటనలో భాగంగా చిట్టినగర్, కొత్తపేట ప్రాంతాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధ అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా కొండ ప్రాంతంలోని ఒక దుకాణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న విషయాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వ్యాపారులతో మాట్లాడి ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులను గుడ్డ సంచులు తీసుకొచ్చేలా ప్రోత్సహించాలని వ్యాపారులకు సూచించారు. అదేవిధంగా, షాపుకు వచ్చిన ఒక వ్యక్తి చేతిలో ఉన్న ప్లాస్టిక్ కవరును స్వయంగా తీసుకొని, తన వద్ద ఉన్న గుడ్డ సంచిని అందజేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హిత మార్గాల ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ ప్రక్రియలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్వయంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి వారి అభిప్రాయాలను నమోదు చేయించారు. విజయవాడ నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ద్వారా తెలియజేయాలని, జాతీయ స్థాయి ర్యాంకుల్లో విజయవాడను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 41 వ,డివిజనులో ఒక నెల ఒక గ్రామం 4 పర్యటనలు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 41 వ,డివిజనులో గురువారం ఒక నెల ఒక గ్రామం 4 పర్యటన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సమస్యల పరిష్కరణ వేధికలో భాగంగా విజయవాడ పచ్చిమనియోజక వర్గంలో భవానిపురం అవుట్ ఏజెన్సీ41డివిజన్ హరిజనవాడ కమ్యూనిటీ హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా 2వరము ఈరోజు ఇక్కడ నిర్వహించారు. రెవెన్యూ పరమైన సమస్యలు, రైస్ కార్డ్ , హౌస్ సైట్ అప్లికేషన్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పచ్చిమ తహశీల్దార్ డి.రిబ్కా రాణి , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో తస్మాత్ జాగ్రత్త!!!

## జ్యూస్ గ్లాసులో దాగి ఉన్న ప్రమాదం!!!
## పచ్చి కూరగాయల జ్యూసులపై అవగాహన లేకపోతే ప్రాణాలకు ముప్పు!!!

**మచిలీపట్నం మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కాలంలో నగర ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన గణనీయంగా పెరిగింది. ప్రతిరోజూ ఉదయం మార్నింగ్ వాక్‌లు, జాగింగ్‌లు, యోగా, ఏరోబిక్స్ వంటి వ్యాయామాలతో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అదే సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో జావలు, పచ్చి కూరగాయల జ్యూసులు తీసుకునే వారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆరోగ్యం కోసం తాగుతున్న ఈ పచ్చి కూరగాయల జ్యూసులే సరైన అవగాహన లేకుండా తీసుకుంటే అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. ఇవి కొన్నిసార్లు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉంది.మచిలీపట్నంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట సెంటర్, పార్క్ ప్రాంతాల వద్ద ఉదయం వేళల్లో పలువురు చిరు వ్యాపారులు వివిధ రకాల జావలు, పచ్చి కూరగాయల మిక్సింగ్ జ్యూసులను విక్రయిస్తున్నారు. ఆరోగ్యంపై శ్రద్ధతో నగర ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ జ్యూసులను కొనుగోలు చేసి సేవిస్తున్నారు. కానీ ఈ జ్యూసులు ఎంతవరకు సురక్షితం..? వాటి తయారీ విధానం ఎలా ఉంది..? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. జావలు సాధారణంగా ఆరోగ్యానికి హానికరం కాకపోయినా, పలు రకాల పచ్చి కూరగాయల జ్యూసుల విషయంలో మాత్రం అప్రమత్తత అవసరమని నిపుణులు చెప్తున్నారు. క్యారెట్, బీట్రూట్, పాలకూర, కొత్తిమీర, పుదీనా, మునగాకు కాకరకాయ, తెల్ల గలిజేరు జ్యూసులతో పాటు ముఖ్యంగా కీరదోసకాయ, సొరకాయ వంటి కూరగాయలు చేదుగా ఉన్నప్పుడు



వాటితో తయారు చేసే జ్యూసులు శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అలాంటి జ్యూసులు అధికంగా తీసుకుంటే వాంతులు, విరేచనాలు, విష ప్రభావం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అంటున్నారు.గతంలో గుంటూరు నగరంలో పచ్చి కూరగాయల జ్యూస్ సేవించిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ ఘటన అనంతరం అప్పటి జిల్లా కలెక్టర్ కొంతకాలం జ్యూస్ విక్రయాలపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో కూడా కొంతమంది ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలు లేకుండా ఆహార పదార్థాలు, ఫ్రూట్ జ్యూసులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చి కూరగాయల జ్యూసులు తయారు చేసే సమయంలో పరిశుభ్రత, నిల్వ విధానం, వాడే నీటి నాణ్యత వంటి అంశాలపై సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఉదయం 5 గంటలకే తయారు చేసిన జ్యూసులను ఉదయం 9 గంటల వరకు విక్రయించడం వల్ల అవి ఎక్కువసేపు నిల్వ ఉండి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆరోగ్య శ్రేయోభిలాషులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఆరోగ్యం కోసం తీసుకునే ఫ్రూట్ జ్యూస్ ల పట్ల కూడా శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా వేసవి కాలంలో బయట ఎక్కువసేపు ఉంచిన ఫ్రూట్ జ్యూసుల్లో బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. పాడైన పండ్లు లేదా ఫ్రిజ్‌లో సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయని ఫ్రూట్ ముక్కలతో జ్యూస్ తయారు చేస్తే ఫుడ్ పాయిజనింగ్, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అలాగే కొంతమంది వ్యాపారులు ముందుగానే పండ్లను కట్ చేసి గంటల తరబడి బయట ఉంచడం, అదే పండ్లతో జ్యూస్ తయారు చేయడం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల రుచి కోసం అధికంగా చక్కెర, కలర్ పదార్థాలు, ఫ్లేవర్లు కలుపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రత్యేకంగా పుచ్చకాయ, ముసంబి, అనాస, మామిడి వంటి పండ్ల జ్యూసులు ఎక్కువసేపు బయట ఉంచితే త్వరగా పులిసిపోవచ్చని ఆరోగ్య శ్రేయోభిలాషులు సూచిస్తున్నారు. అలాంటి జ్యూసులు తీసుకుంటే శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.ఇలాంటి పరిస్థితుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి నగరంలో జ్యూసులు విక్రయించే వ్యాపారులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఏ కూరగాయలను ఎలా ఉపయోగించాలి..? ఏవి ఆరోగ్యానికి హానికరం కావచ్చు..? జ్యూసులను ఎంతసేపు నిల్వ ఉంచాలి..? పరిశుభ్రత ప్రమాణాలు ఎలా పాటించాలి..? వంటి అంశాలపై వ్యాపారులకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోగ్యం కోసం తీసుకునే ఆహారం ప్రజలకు మేలు చేయాలే గానీ ప్రమాదంగా మారకూడదని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## భవానిపురం పోలీసు స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు

**ఆక్రమణలు తొలగిస్తున్న భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు**



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ భవానిపురం పోలీసులు ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశా అడుగులు వేస్తున్నారు. స్వాతి థియేటర్ ప్రాంతంలో నేషనల్ హైవే ఆనుకుని అక్బర్ బిర్యానీ, బాబు బిర్యాని, తాజ్ బిర్యాని వద్ద (నేషనల్ హైవే)రోడ్లమీద పార్కింగ్ చేయడంతో తీవ్ర ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని భవానిపురం పోలీసులకి అందిన సమాచారం మేరకు ఈ ప్రాంత ంలో ఆక్రమణలు తొలగిస్తున్న భవానిపురం సీఐ ఉమామహేశ్వరరావు. క్రైమ్ ఎస్సై అనూష, ఎస్ ఐ శివ, కృష్ణ,ప్రదీప్ తదితర సిబ్బంది రంగంలో దిగారు.హైవే అనుకుని స్వాతి థియేటర్ వద్ద నుండి బ్యాంకు సెంటర్ వరకు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,అందువల్ల ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుతున్న సందర్భంలో స్థానికుల నుండి వచ్చిన ఫిర్యాదులు మేరకు భవానిపురం సీఐ ఉమామహేశ్వరరావు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలు తొలగిస్తున్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో లో పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ..



**విజయవాడ పశ్చిమ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్ర కీలాద్రి పై కొలువైన దుర్గమ్మ నుద్విసహస్ర(సంస్కృతం, తెలుగు) అవధాని, పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ దర్శించుకున్నారు. గురువారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన మాడుగుల నాగ ఫణిశర్మను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ కనక దుర్గ అమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వారికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదములు, చిత్రపటం అందజేసారు. నాగఫణి శర్మ దేశంలో కెళ్ళా మొట్టమొదటి ఏకైక సంస్కృత, తెలుగు (ద్వి)సహస్ర అవధాని గా పేరొందారు.ఈ సందర్భంగా శర్మ శ్రీ దుర్గా మల్లేశ్వరులను పద్య రీతిలో కీర్తించారు.

## సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన లావణ్య వేణి.

**జూన్ 10లోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.**



**మచిలీపట్నం మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు లావణ్య వేణి పరిశీలించారు. పామర్రు, చల్లపల్లి, మోపిదేవి ప్రాంతాల్లో జరుగుతున్న హాస్టల్ నిర్మాణ, మరమ్మత్తు పనులను ఆమె క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పామర్రులో పీఎంఏజేఏవై పథకం కింద నిర్మిస్తున్న బాలికల హాస్టల్‌ను సందర్శించిన ఆమె గదుల్లో సరైన వెలుతురు, గాలి ప్రసరణ, అలమరలు, రీడింగ్ రూమ్స్, కంపోస్ట్ పిట్, సోక్ పిట్, సోలార్ ప్యానెల్స్, కిచెన్ గార్డెన్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. చల్లపల్లి, మోపిదేవి ప్రాంతాల్లో జరుగుతున్న హాస్టల్ పనులను జూన్ 10వ తేదీ నాటికి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలోని హాస్టళ్ల అభివృద్ధికి రూ.2.5 కోట్లు, అదనంగా డి ఎం ఎఫ్ నిధుల ద్వారా రూ.4.5 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అన్ని హాస్టళ్లలో సీసీ కెమెరాలు, శుద్ధి చేసిన తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు, విద్యుత్ ఆదా కోసం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు బ్లాంకెట్లు, కార్పెట్లు, ఇతర నిత్యావసర సామాగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అవసరమైన వస్తువులను అన్ని హాస్టళ్లకు సరఫరా చేసినట్లు చెప్పారు.ఈ తనిఖీల్లో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు తో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## "చెప్పింది చేస్తా.. చేసేదే చెప్తా"

- చెప్పిన విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా
- శాసన సభ్యులు యార్లగడ్డ
- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే 20 ఏళ్లుగా ఈ రహదారి
- అధ్వాన్నంగా మారింది: యార్లగడ్డ





**గన్నవరం, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చెప్పింది చేస్తా.. చేసేదే చెప్తా అని చెప్పిన విధంగా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామం నుంచి నారయ్య అప్పారావుపేట వరకు రూ.1.12 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డును స్థానిక నాయకులతో కలిసి యార్లగడ్డ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మీడియా తో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండేదని, కనీసం కార్లు, ట్రాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొనేదని గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పదేళ్లుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్న గ్రామం అని వివక్ష చూపకుండా ఎన్ఆర్జీఎస్ నిధులతో రోడ్డును పూర్తి చేశామని తెలిపారు. పొట్టిపాడు గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.4.25 కోట్ల పనులు మంజూరు చేశామని ఆయన వెల్లడించారు. జిల్లా పరిషత్ నిధులతో రూ.25 లక్షల వ్యయంతో మరో రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని, వంతెన రైలింగ్ పనులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. చెరువుల తవ్వకాల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతించిన మేరకు రెండు నుంచి మూడు అడుగుల లోతు వరకు మాత్రమే మట్టి తీయాలని, అంతకుమించి తవ్వితే ఎవరైనా సరే కేసులు నమోదు చేస్తామని అన్నారు. గతంలో చెరువులను అధిక లోతులో తవ్వడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల నుంచి తీసే మట్టిని ముందుగా పేదల ఇళ్ల స్థలాలు మెరక చేసేందుకు, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాల నిర్మాణాలకు వినియోగించాలని సూచించారు. వర్షాకాలం వచ్చేలోపు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో ఈ పనులు పూర్తి చేయాలని అధికారులకు నిర్దేశింలు. చెప్పింది చేస్తా.. చేసేదే చెప్తా అనే నినాదంతో గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పునరుద్ఘాటించారు. అనంతరం స్వచ్ఛ రథాన్ని యార్లగడ్డ ప్రారంభించారు.ఉంగుటూరు మండల ఎంపీడీఓ ఈ. సత్యకుమార్, మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, గ్రామ టిడిపి అధ్యక్షులు ఈ. రవికుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, అట్లూరి నాని, గూడపాటి వెంకటేశ్వరరావు, తాటిపాముల నాగయ్య, గుడ్డేటి సుమతి, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, కొండేటి వెంకటేశ్వరరావు, మేడేపల్లి రమ, బెజవాడ నాగేశ్వరరావు, బోనం సూరిబాబు, పెంటపాటి సీతయ్య, రమేష్, యలమర్తి నిఖిల్, రాజబోయిన శివాజీ, కొసరాజు సాయిరాం, ఎర్రగుంట్ల వినోద్, నిమ్మకూరి మహేష్, రమేష్, షేక్ సుభాని, షేక్ వలి, అట్లూరి సురేంద్ర, కడియాల బాబు, వేమారెడ్డి శ్రీనివాసరావు, కొల్లి విష్ణు, గరిమెళ్ళ వరప్రసాద్, అన్నే చైతన్య, కొమ్మారెడ్డి రాజేష్, నిమ్మకూరి మధు, చల్లగుల్ల సందీప్, కొల్లూరు చంద్రకాంత్, దారం విజయ్, కొండేటి నాగరాజు, రాజులపాటి నాగరాజు, యార్లగడ్డ విజయ్, పోతినేని బాపయ్య చౌదరి, ఏలూరు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.

**పోలీసుల అదుపులో చోరీలకు పాల్పడిన నిందితులు.**



**మచిలీపట్నం మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో గంజాయి విక్రయాలు, కళ్యాణ మండపాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో వెల్లడించారు. అరెస్టైన నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అనికేష్ కుమార్ సాన్సీ (20), రితేష్ (20)గా గుర్తించారు. వీరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కళ్యాణ మండపాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడటంతో పాటు గంజాయి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 52.8 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3.10 లక్షల నగదు, 3.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్, ఫేషియల్ రికగ్నిషన్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించి రివార్డులు అందించారు.జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని, గంజాయి విక్రయాలు, చోరీలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు.

## జంగాల కండ్రికలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**30 అంకణాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన మాజీ సర్పంచ్ గంగపట్నం సునీల్**

**భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు**



**సంగం మే 14(వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం జంగాల కండ్రిక గ్రామంలో నూతన ప్రభుత్వ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ మాజీ సర్పంచ్ గంగపట్నం సునీల్ తన ఉదారతను చాటుకున్నారు.తమ తల్లిదండ్రులు మాజీ జెడ్పీటీసీ పడమటిపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు గంగపట్నం చంద్రశేఖరయ్య మరియు లీలావతమ్మల పేరు మీద భవన నిర్మాణం కోసం 30 అంకణాల స్థలాన్ని ఆయన విరాళంగా అందజేశారు.మాజీ సర్పంచ్ సునీల్ తెలుగుదేశం పార్టీ నాయకులు,పంచాయతీరాజ్ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు కలిసి భూమి పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భవన నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ రామయ్య పాల్గొని పనుల నాణ్యత గడువుపై సూచనలు చేశారు.జంగాల కండ్రిక గ్రామస్తుల చిరకాల కోరికైన పంచాయతీ భవన నిర్మాణానికి రూ.28 లక్షలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సునీల్ స్థానిక టీడీపీ నాయకులు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి చూపుతున్న చొరవ అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన గంగపట్నం సునీల్ కుటుంబ సభ్యులను అభినందించారు.

## డా. ఎన్‌టీఆర్ వైద్య సేవతో సమగ్ర ఆరోగ్య భద్రత

- అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయి నగదు రహిత వైద్య సేవలు
- ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అందుబాటులో నాణ్యమైన చికిత్స
- ఇగ్నైట్ సెల్‌ను సందర్శించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఎంప్యానెల్ చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో నగదు రహిత నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడంతో పాటు, వైద్య ఖర్చుల భారం నుంచి ఆర్థిక భద్రత కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 5,81,282 (బీపీఎల్) ఆరోగ్య కార్డులు ఉన్నాయని.. 2022, ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30 వరకు 89,168 సర్జరీలు లేదా లథెరపీలు నిర్వహించినట్లు వివరించారు. డా. ఎన్‌టీఆర్ వైద్య సేవకు సంబంధించి 30 ప్రభుత్వ, 66 ప్రైవేటు మొత్తం 96 ఎంప్యానెల్డ్ ఆసుపత్రులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రుల్లో లబ్ధిదారులు ఆరోగ్య సేవలు పొందడంలో వైద్య మిత్రలు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి డా. జె.సుమన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక లక్ష 30 వేలు ఖరీదు చేసే అల్యూమినీయం జేసిన్ బోర్డ్ క్యాబిన్ ఏర్పాటు



**పెనుగంచిప్రోలు, మే 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో శ్రీ తిరుపతమ్మ భక్తుల సౌకర్యార్థం మోటమర్రి గ్రామం, బోనకాల మండలం , ఖమ్మం డిస్ట్రిక్ట్ బోజడ్ల నరసింహయ్య, రఘుపతమ్మ ల జ్ఞాపకార్థం వారి మనవడు బోజడ్ల నరేష్ బాబు శ్రీ అమ్మవారి దేవస్థానం నకు దేవస్థానం నందు పెళ్లి చేసుకొను దంపతుల కోసం వధువు,వరులు దుస్తులు మార్చుకొనుటకు అవసరమైన క్యాబిన్నును దేవస్థానము వారు సూచించిన ప్రదేశంలో దాతలు సొంతంగా నిర్మించి ఆలయ అధికారులు అందజేసినారు.సదరు క్యాబిన్ విలువ సుమారు ఒక లక్ష 30 వేల రూపాయల విలువగల అల్యూమినియం బైసిన్ బోర్డ్ క్యాబిన్ ఆలయ అధికారులు అందజేసినారు. వారికి శ్రీ అమ్మవారి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముమ్మరంగా పూడికచేత పనుల్లో పాల్గొన్న "గోపు"



**మచిలీపట్నం మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణమచిలీపట్నం మండలం ఖరీఫ్ పంట సాగు నీరు త్రాగు నీరు కోసం నందమూరు వద్ద పంట కాలువ పూడిక తీత పనులను ప్రారంభించి పూడిక తీత పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ వర్కర్స్ కు తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ నందమూరు నుండి తాళ్ళపాలెం, జింజేరు,కానూరు వరకు సుమారు 7 కిలోమీటర్లు మేర పంట కాలువ పూడిక తీతలు పూర్తి చేసి ముందస్తుగా రైతులు సిద్ధంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరింతగా కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివి మహేష్, గుమస్తా వెంకటేశ్వరరావు, జొన్నల నాగమల్లేశ్వరావు, సిద్ధిరెడ్డి పాండు రాంగరావు, గణపబత్తుల పాము, గణపబత్తుల రాజు, బోలిశెట్టి నాని, బోట్ల రాజేష్, లాస్కార్లు, రైతులు పాల్గొన్నారు

## నాయనమ్మ మేటి వాక్కులు



అదేపనిగా పొగిడితే
యోచించుము కొద్దిగా
అతి చనువే ముదిరితే
ప్రవర్తించుము తెలివిగా
పదే పదే వాదిస్తే
ఉంచాలి దూరంగా
మాటలతో వేదిస్తే
త్రిప్పికొట్టాలి మౌనంగా
ఆశ్రయం కోరితే
ఇవ్వాలి ఉన్నతంగా

సహాయం అడిగితే
చేయాలి వినయంగా
దుస్సాహసం చేస్తే
వెకిలి వేషాలు వేస్తే
బుద్ధి చెప్పాలి గట్టిగా
జవాబివ్వాలి ధీటుగా

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## మర్రిపాడు కేజీబీవీ జిల్లా టాపర్లకు ఘనసత్కారం



**ఆత్మకూరు మే 14 (వార్తాప్రభ)** మర్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు కేజీబీవీ మేనేజ్మెంట్ లో పదవ తరగతిలో జిల్లాస్థాయిలో మొదటి మూడు స్థానాలు సాధించిన మస్తానమ్మ (584/600) మహిత (581/600) మేరి (579/600) లన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అకౌంట్స్ అన్డ్ టాక్సేషన్ గ్రూపు నందు కేజీబీవీ మేనేజ్మెంట్ లో జిల్లా లోని మొదటి రెండు స్థానాలు సాధించిన దీక్ష (974/1000) రేణుమతి (964/1000) మొదటి సంవత్సరంలో ఇదే గ్రూప్ నందు జిల్లా లోని మొదటి రెండు స్థానాలు సాధించిన స్వాతి (485/500 శ్రీలక్ష్మి (478/500) మరియు కేజీబీవీ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి లను జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నందు ఏ.పీ.సి వెంకటసుబ్బయ్య ఏ.ఎమ్.ఓ సుధీర్ బాబు ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఆనందం వ్యక్తం చేస్తూ తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు పొందడానికి కారణమయ్యారని అన్నారు. అంతేకాకుండా పదవ తరగతిలో 10 మంది 550 పైన మార్కులు17 మందికి 500 పైన మార్కులు సాధించడం పరీక్ష రాసిన విద్యార్థులు అందరూ ఉత్తమ మార్కులతో విజయం సాధించడం తమ పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి కృషికి నిదర్శనమని అన్నారు.

## పండగలా అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ కార్యక్రమాలు

- **ఈ నెల 18న చారిత్రక వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలు**
- **విజయవాడ బాపూ మ్యూజియంలో ప్రత్యేక కార్యక్రమాలు**
- **ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయండి**
- **వారసత్వ సంపదకు నెలవైన మ్యూజియాల విశిష్టతను చాటిచెప్పండి**
- **మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడ ప్రాంతంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతోందని.. ఇందులో భాగంగా ఈ నెల 18న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా పండగలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పర్యాటక, ఆర్కియాలజీ శాఖలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ కార్యక్రమాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ సంపదను సంరక్షిస్తూ సంస్కృతిని సజీవంగా నిలిపే జ్ఞాన నిలయాలే మ్యూజియాలని.. గత వైభవాన్ని నేటి తరానికి, నేటి సంస్కృతిని రేపటి తరానికి అనుసంధానించే వారధులని పేర్కొన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన మ్యూజియంల చారిత్రక వారసత్వ ప్రతీకలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మ్యూజియమ్స్ యునైటింగ్ ఏ డివైడెడ్ వరల్డ్ థీమ్‌తో ఈ ఏడాది అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం జరుగుతుందన్నారు. 1887లో పునాది పడిన మన నగరంలోని బాపూ మ్యూజియాన్ని ఈ నెల 18న ఉచితంగా సందర్శించి, కార్యక్రమాల్లో భాగస్వాములు కావొచ్చన్నారు. రాష్ట్రంలో 14 వరకు పురావస్తు మ్యూజియాలు, మ్యూజియం క్షేత్రాలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.


**బాపూ మ్యూజియంలో రోజంతా ప్రత్యేకం:** ఈ నెల 18న ఉదయం బాపూ మ్యూజియంలో కల్చరల్ ఓపెనింగ్‌తో ప్రారంభమై మ్యూజియమ్స్ ఇన్ ది మోడర్న్ డేపై ప్రత్యేక చర్చలు, గైడెడ్ మ్యూజియం టూర్, విజయవాడ హెరిటేజ్ క్విజ్, దేశభక్తిని పెంపొందించేలా మ్యూజియంల విశిష్టతను చాటిచెప్పేలా లేజర్ షో వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. హెరిటేజ్ ఫొటోగ్రఫీ హంట్, పెయింటింగ్ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానంతో పాటు సత్కరించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరిగే రూట్స్ రీలోడెడ్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయని గీతా మాధురి బృందంతో పాటు బ్యాండ్ సెహారీ లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్ ఉంటుందని వెల్లడించారు. అనుభవజ్ఞులు, యువత, విద్యార్థులు, వివిధ సంస్థలు, జర్నలిస్టులు.. ఇలా ప్రతిఒక్కరూ కార్యక్రమాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని, గౌరవ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఆర్కియాలజీ డీడీ ఎం.రామసుబ్బారెడ్డి, ఏడీలు వెంకటరావు, నరసింహనాయుడు, ఉత్సవ కమిటీ ప్రతినిధి వీఎం సుధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి).**పట్టణంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని క్రాంతి నగర్ లో శ్రీ విట్టల రుకుంబాయి ఆలయ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణ పనులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

# మోడీ మితవ్యయ మంత్రం!!









- **దేశం కోసం పొదుపు.. దుబారాకు బ్రేక్**
- **వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం**
- **ప్రభుత్వంలోనూ కొత్త విధానాల ఆలోచన**
- **పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గిద్దాం**
- **ప్రజలకు ప్రధాని కీలక సూచనల వెనుక మతలబ్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రస్తుత ప్రపంచ యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో దేశ ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సూచనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. దేశ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి, ఇంధన దిగుమతుల భారం, విదేశీ మారక ద్రవ్య వినియోగం పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రతి పౌరుడు పొదుపు దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాని మోడీ చేసిన సూచనల్లో ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అవసరం లేని ప్రయాణాలను తగ్గించడం, ఒకే వాహనంలో పలువురు కలిసి ప్రయాణించడం, ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వినియోగించడం వంటి చర్యలు దేశానికి మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ఇంధన దిగుమతులపై ఆధారపడుతున్న భారతదేశానికి ఇది విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసే మార్గంగా భావిస్తున్నారు. అలాగే ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో సాధ్యమైన చోట "వర్క్ ఫ్రమ్ హోమ్" విధానాన్ని ప్రోత్సహించాలని సూచించడం కూడా విశేషం. కరోనా సమయంలో ఈ విధానం ఎంతగానో ఉపయోగపడిన నేపథ్యంలో, మళ్లీ అవసరాన్ని బట్టి ఈ తరహా విధానాలను అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగులు ఇంటి నుంచే పని చేస్తే ట్రాఫిక్, ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా కార్యాలయ నిర్వహణ ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా దుబారా ఖర్చులను తగ్గించాల్సిన అవసరాన్ని కూడా ప్రధాని ప్రస్తావించడం గమనార్హం. విద్యుత్, నీటి వినియోగం నుంచి వివాహాలు, వేడుకల వరకు ప్రతి అంశంలో మితవ్యయాన్ని అలవాటు చేసుకోవాలని సూచనలు వస్తున్నాయి. తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా దేశ ప్రయోజనాల కోసం ప్రజలు సహకరించాలని పిలుపునిస్తున్నారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములైతేనే ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. "పొదుపు చేసిన ప్రతి రూపాయి దేశానికి బలం" అనే భావనతో ప్రజలు ముందుకు వస్తే, సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొనే శక్తి భారత్‌కు మరింత పెరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## సామాన్యులపై పోలీసుల ప్రతాపం..
# మృత్యు శకటాలకు పచ్చ జెండా!

- **బరంపేట్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసుల వింత పోకడలు..**
- **ప్రాణాలకు ముప్పుగా మారిన భారీ టిప్పర్లు**
- **విలేకరి ఫిర్యాదు చేసినా స్పందించని వైనం.. పోలీసు బాసుల పర్యవేక్షణ లోపమే కారణమా?**








**బాచుపల్లి, మే 14, (వార్తాప్రభ) :** రోడ్డు భద్రత నిబంధనలు కేవలం సామాన్య మధ్యతరగతి ప్రజలకేనా? బడా వ్యాపారుల భారీ వాహనాలకు ఇవి వర్తించవా? అన్న సందేహాలు బాచుపల్లి పరిధిలోని వాహనదారుల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బరంపేట్ స్నేక్ సెంటర్ చౌరస్తా వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల తీరు చూస్తుంటే, వారి దృష్టి కేవలం ద్విచక్ర వాహనాలపైనే ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి వెళ్తున్న మహిళలను సైతం ఆపి ఇబ్బంది పెడుతున్న పోలీసులు, మృత్యు శకటాల్లా రోడ్లపై తిరుగుతున్న భారీ టిప్పర్లను మాత్రం కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు.

**ప్రమాదకరంగా బండరాళ్ల రవాణా:**వివరాల్లోకి వెళితే.. గురువారం ఉదయం సుమారు 12 గంటల సమయంలో బాచుపల్లి నుండి బరంపేట్ మీదుగా ఒక భారీ టిప్పర్ లారీ వెళ్తోంది. ఆ లారీలో అత్యంత ప్రమాదకరమైన రీతిలో భారీ బండరాళ్లను నింపి ఉంచారు. కనీసం ఆ రాళ్లు కింద పడకుండా ఎటువంటి రక్షణ కవచాలు గానీ, పరదాలు గానీ కప్పకుండా బహిరంగంగానే రవాణా చేస్తున్నారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ఇది స్పష్టమైన మృత్యు హెచ్చరికలా కనిపిస్తున్నప్పటికీ, అక్కడే వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసుల కళ్లకు మాత్రం ఇది కనిపించలేదు. ఏమాత్రం పట్టు తప్పినా ఆ బండరాళ్లు వెనుక వచ్చే వాహనాలపై పడితే జరిగే ప్రాణనష్టానికి బాధ్యులెవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**విలేకరి ఫిర్యాదును బేఖాతరు చేసిన పోలీసులు:**అదే సమయంలో అటుగా వెళ్తున్న ఒక పాత్రికేయుడు ఈ భయంకరమైన దృశ్యాన్ని గమనించి, తనిఖీల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. "అంత పెద్ద బండరాళ్లతో ప్రమాదకరంగా వెళ్తున్న వాహనాన్ని ఆపి చర్యలు తీసుకోండి, ప్రాణపాయం జరిగే అవకాశం ఉంది" అని కోరినప్పటికీ, ఆ పోలీసులు కనీసం అటువైపు చూడటానికి కూడా ఇష్టపడలేదు. విధి నిర్వహణలో ఉన్న అధికారులే సామాజిక బాధ్యతను మరిచి, ప్రమాదకర వాహనాలను వదిలేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటో వారికే తెలియాలి.

**మహిళా వాహనదారుల పట్ల అతి ఉత్సాహం:**మరోవైపు, పోలీసులు తమ పరాక్రమాన్ని సామాన్యుల మీద ప్రదర్శిస్తున్నారు. శిరస్త్రాణం ధరించి, నిబంధనలు పాటిస్తున్న ఒక మహిళా వాహనదారుని ఆపి, వాహన పత్రాల పేరుతో ఆమెను నడిరోడ్డుపై ఇబ్బందులకు గురిచేశారు. ఒక మహిళ అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల పేరుతో సామాన్యుల జేబులు ఖాళీ చేయడంపై ఉన్న శ్రద్ధ, ప్రజల ప్రాణాలు తీసే భారీ వాహనాలను అరికట్టడంలో ఎందుకు లేదని వారు నిలదీస్తున్నారు.

**ప్రాణాలకు గ్యారెంటీ ఏది?:**ఇలాంటి భారీ టిప్పర్ల వల్ల గతంలో బాచుపల్లి పరిసర ప్రాంతాల్లో అనేక దారుణమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఎందరో యువకులు, గృహిణులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాలకు పోలీసుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని చెప్పవచ్చు. బండరాళ్లతో వెళ్లే వాహనాలు కనీస భద్రత పాటించకపోవడం చట్టరీత్యా నేరమైనప్పటికీ, ట్రాఫిక్ పోలీసులు మాత్రం మామూళ్ల మత్తులో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందించాలి:**ఇకనైనా ట్రాఫిక్ విభాగం ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, బరంపేట్ వంటి కీలకమైన చౌరస్తాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేయాలి. కేవలం సామాన్యులను వేధించడమే లక్ష్యంగా కాకుండా, రోడ్డుపై ప్రమాదాలకు కారణమవుతున్న భారీ వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు ట్రాఫిక్ పోలీసులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

# వల్లభనేనికి ప్రముఖుల ఘన నివాళులు...



గుడ్లవల్లేరు: మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్ట జిల్లా మాజీ అధ్యక్షులు స్వర్గీయ వల్లభనేని బాబూరావు సంస్మరణ సభను గురువారం గుడ్లవల్లేరులోని ఆయన నివాసంలో నిర్వహించారు. పలువురు ప్రముఖులు వల్లభనేని చిత్రపటానికి ఘన నివాళులర్పించి...ఆయన కుమారుడు కష్ణకుమార్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వారు కూడా వల్లభనేనికి సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు తొండెపు దశరథ జనార్ధన్, విజయవాడ, అవనిగడ్డ, గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు, మండలి బుద్ధప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, ఎస్ఈఆర్ఎమ్ విద్యాసంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు పోలవరపు వెంకట్రావు, శేషాద్రిరావు ఇంజినీరింగ్ అధినేత వల్లూరుపల్లి సత్యనారాయణరావు(బాబ్జి), మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరరావు, చెన్నుపాటి గాంధీ, రామకష్ణప్రసాద్, బోడె సురేష్, సంత కమిటీ చైర్మన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, టీడీఎల్పీ నేత కోనేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ గుండెచప్పుడు భారీ డప్పు ప్రదర్శనకు తరలిరండి

"బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ హరి
కోడూరులో డప్పు కళాకారులను కలుసుకొని విస్తృత ప్రచారం
ప్రచారంలో పాల్గొన్న భాజపా నేతలు



**కోడూరు, మే 14 (వార్తా ప్రభ) :**ఈనెల 17వ తేదీ విజయవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న భారీ డప్పుల ప్రదర్శన కార్యక్రమానికి తరలిరండి అంటూ కోడూరు మండలంలో ఎస్సీ మోర్చా నాయకులు స్థానిక భాజపా నేతలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ హరి స్థానిక డబ్బు కళాకారులను కలుసుకొని 17వ తేదీ జరిగే కార్యక్రమం గురించి వివరించారు. డప్పు కళాకారులచే కరపత్రాలు గోడ పత్రికలలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ డప్పు కళాకారులకు 40 సంవత్సరాలు దాటిన వారందరికి కూడా పెన్షన్ అందించాలని, గ్రామాల్లో గతంలో టామ్ టామ్ డప్పు కళాకారులతో చెప్పించేవారిని, నేడు డప్పు కళాకారులకు అవకాశం ఇవ్వటం లేదని, తుఫాన్లు, విపత్తుల సమయంలో ప్రజలకు సూచనలు ఇవ్వడానికి గతంలో డప్పు కళాకారులను చెప్పించేవారిని కానీ ప్రస్తుతం ఎక్కడో కూడా ఇవ్వడం లేదని ఇలా పలు డిమాండ్లతో డప్పు కళాకారుల ప్రదర్శన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం కన్వీనర్ జీవీ నగరాయులు,కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏకుల విజయేంద్ర,ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు చాట్రగడ్డ రాజశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండవీటి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నిబద్ధత అవసరం...



**గుడ్లవల్లేరు: మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ ఉపాధి హామి పనుల్లో నిబద్ధతను పాటించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలోని ఉపాధి పనులను నిర్వహించే తాడిచర్ల, కట్టవానిచెరువు, శేరిదగ్గుమిల్లి, కౌతవరం గ్రామాల్లో ఆయన గురువారం ఆకశ్మిక తనఖీలు చేశారు. పనులలో ఎటువంటి అవకతవకలు జరుగకూడదని ఆయన గ్రామ కార్యదర్శులు బలగం వెంకటరమణ, కె.జగదీష్‌ను ఆయన ఆదేశించారు. వీటితో పాటుగా జనగణన చేసేటువంటి ఎన్యూమరేటర్లకు ఆ ప్రక్రియ చేసే విధానాలను వివరించారు. జనగణన త్వరితగతిన అయ్యే విధంగా చూసుకోవాలని కోరారు . అదే విధంగా కట్టవానిచెరువు గ్రామంలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ విధానాన్ని గమనించారు. మంచినీటి ట్యాంక్‌లను పరిశీలించి నీటిలో కలిపే క్లోరినేషన్ విధానాల్ని చూసి తగు మోతాదులో వాడుతున్నారా లేదా అని ఇమ్రాన్ అడిగి తెలుసుకున్నారు.

## సిద్దీపురంలో సెన్సస్ పరిశీలన

సిబ్బందికి సూచనలు ఇస్తున్న తహశీల్దారు అంబటి వెంకటేశ్వర్లు



**సంగం, మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో జరుగుతున్న సెన్సస్ కార్యక్రమాన్ని గురువారం తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి సిబ్బంది సేకరిస్తున్న వివరాలు నమోదు విధానం గురించి ఆడిగి తెలుసుకున్నారు. సెన్సస్ నిర్వహణ పారదర్శకంగా కచ్చితత్వంతో చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు సెన్సస్ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల వివరాలు వృత్తి విద్య ఇతర సమాచారాన్ని సరైన విధంగా అందించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ ప్రణాళికలు సంక్షేమ కార్యక్రమాల అమలులో సెన్సస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వెల్లువెత్తుతున్నాయి.



**అమరావతి, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వెల్లువెత్తుతున్నాయని పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టి.జి. భరత్ తెలిపారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి టిజీ భరత్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రభుత్వం పెట్టుబడిదారుల ఆకర్షణలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. పెట్టుబడుల రాకలో దేశంలో 25 శాతం కు పైగా మన రాష్ట్రానికి వస్తున్నాయని, ఇది హర్షనీయమైన విషయమన్నారు. అందుకు అనుగుణంగానే మంత్రివర్గం నిరంతరం పనిచేస్తుందన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రావటంలో మరియు ఆ పరిశ్రమలు స్థాపన జరగటంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను తరిమికొట్టడంతో మొదట్లో కొంత ఇబ్బంది తలెత్తినా ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నామన్నారు. రిలయన్స్ కంపెనీ మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతో కష్టపడ్డామని తెలిపారు. ఈ రోజు కూడా కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ. 3600 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు. అయితే ఇది ఓర్వలేని ఒక పార్టీ నాయకులు జోకర్, స్టాండింగ్ కమెడియన్ ల వలే నిరాధార ఆరోపణలు చేస్తూ మా మైండ్ డైవర్ట్ చేయాలన్న కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కోర్టు లో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి - జిల్లా జడ్జి జి. గోపి

● న్యాయవాదులు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి..

**గుడివాడ/నూజివీడు,మే 14 (వార్తాప్రభ) :** దేశమంతటా వివాదాల సామరస్యత – సమాధాన్ సమరోహ్ ఏప్రిల్ 2026 నుండి ప్రారంభమై ఆగస్టు 21, 22 మరియు 23 తేదీల వరకు కొనసాగి, సుప్రీం కోర్టు లో నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ తో ముగియనున్నది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా భారత్ అత్యున్నత న్యాయస్థానం ముందు పెండింగ్‌లో ఉన్న మ్యాటర్స్ సామరస్యమైన పరిష్కారాన్ని చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ గుట్టాల గోపి గారు తెలియచేసారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో న్యాయవాదులు మరియు కక్షిదారులు చురుకుగా పాల్గొనవలసినదిగాను మరియు వివాదాల పరిష్కారానికి సహకరించవలసినదిగా కోరడమైనది. పార్టీలు తమ వివాదాల పరిష్కారానికి భౌతికంగా గాని ఆన్‌లైన్ లో గానీ దరఖాస్తుచేయవచ్చు.. కాబట్టి ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి తెలియచేసారు.

# గుడివాడలో ఉపాధి కలిగించే సంస్థల ఏర్పాటుకు ముందుకు వస్తే.. వారికి సహకరిస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడ బైపాస్ రోడ్డులో నందిని గ్రాండ్ బాంకెట్ హాల్ & రూమ్స్ కాంప్లెక్స్ ప్రారంభం..

కూటమి నేతలతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** గుడివాడలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉపాధి కలిగించే సంస్థలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన నందిని గ్రాండ్ బాంకెట్ హాల్ & రూమ్స్ కాంప్లెక్స్‌ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నందిని గ్రాండ్ భవనాన్ని ఆయన పరిశీలించారు. నందిని గ్రాండ్‌లో అందుబాటులో ఉన్న వసతులు, భవన ప్రత్యేకతను నిర్వాహకులు కొండపల్లి సత్యనారాయణ రెడ్డి నందిని దంపతులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి నేతలకు వివరించారు. మినీ కళ్యాణ మండపం, ఆధునిక వసతి గదులు, భోజన హోటల్ సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "ప్రజల అవసరాల దృష్ట్యా బైపాస్ రోడ్డులో నందిని గ్రాండ్ పేరుతో ఆహ్లాదకర వాతావరణంలో మినీ కళ్యాణ మండపం, వసతి గదులు, భోజన హోటల్ వసతులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఇలాంటి నిర్మాణాలు గుడివాడ అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పనకు దోహదపడతాయన్నారు. ఏపీఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లు మాట్లాడుతూ, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నందిని గ్రాండ్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సత్యనారాయణ రెడ్డి మరియు ఆయన సోదరుడు జనసేన నాయకులు కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డిని గుడివాడ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నందిని గ్రాండ్ డైరెక్టర్ కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ నందివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, గుడివాడ ఎండిఓ విష్ణు ప్రసాద్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, ఆరికపూడి రామశాస్త్రులు, డీసీ చైర్మన్ రవి, ఎన్జీవో కార్యదర్శి జీ. రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు సాయన రాజేష్, పందిళ్ళ మల్లి, షేక్ నాగూర్ భాష, పలువురు పట్టణ ప్రముఖులు, అధికార ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాధ రంగా మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాంబాబు



**పెడన,మే 14 (వార్తాప్రభ) :** కొండాలమ్మ గుడి వద్ద అమ్మ కన్వెన్షన్ హాల్ నందు రాధా రంగా మిత్రమండలి ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె వి వి రాంబాబును నియమించారు. రాధా రంగా మిత్రమండలి రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు నియామక పత్రమును అందజేసినారు. ముందుగా వంగవీటి మోహన రంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాంబాబు 2009లో బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా బందరు నుంచి పోటీ చేసారు. శాలివాహన సంఘం. (కుమ్మరి) నాయకుడిగా బీసీ నాయకుడిగా అందరికీ చిరపరచితుడు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అన్ని కులాలను, మహిళలను కలుపుకొని అందరితోనూ సఖ్యతగా ఉంటూ మండల స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయిల వరకు కుల మతాలకు అతీతంగా కలుపుకొని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డకు చెందిన. యాసం చిట్టిబాబు, గుడివాక శివరావు ఎల్ ఐ సి యూనియన్ నాయకులు కిషోర్ గుడివాడకు చెందిన. వడ్డే గిరి సాయిన నాని మారుబోయిన బాబి మత్తి వెంకటేశ్వరరావు కూనపరెడ్డిరంగయ్య నాయుడు విన్నకోట సుబ్బారావు బడుగు ఉమాదేవి, కొక్కు ప్రభావతి,వన్నెంరెడ్డి కుమారి సామినేని మల్లిక,జూపూడి శాంతా కుమారి ఏల్చూరి సుధారాణి కూనపరెడ్డి లక్ష్మి,ముంగండ బాల కుమారి వన్నెంరెడ్డి ప్రసాద్, మాదాసు శ్రీను పెన్నేరు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చల్లని మజ్జిగ పంపిణీ అభినందనీయం



**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ.. బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద గురువారం ఉదయం బాటసారులకు వేసవి దాహాన్ని తగ్గించడానికి గరికిపాటి కోటేశ్వరరావు హిమబిందు దంపతుల సౌజన్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 204 జిల్లా గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు వారు ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమమునకు కార్యదర్శ గరికపాటి సాంబశివరావు, మాజీ అధ్యక్షులు ఎస్ఎంఎస్ ఆలీ, తమ్మినేని రామ్మోహన్ రావు, పీ శ్రీ లక్ష్మయ్య, సముద్రాల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, ఎల్ మురళీకృష్ణ మాజీ జిల్లా సెక్రెటరీ గంగాధరరావు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చెయ్యాలి

--సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నీలకంఠేశ్వర యాదవ్



**రాజాం,మే 14 (వార్తాప్రభ) :** వైద్య, విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (ఎన్ఇఇటి – నీట్) ప్రశ్నాపత్రాలు రక్షించలేని మోడీ ప్రభుత్వానికి దేశాన్ని పరిపాలించే అర్హత లేదని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఎలక్షన్ కమిషన్ భ్రష్టు పట్టించారు. న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అమెరికాకి లొంగిపోయి విదేశాంగ విధానాన్ని భ్రష్టు పట్టించారు.. ధరలను పెంచి ప్రజల జీవితాలను భ్రష్టు పట్టిస్తున్నారు. దేశంలో వనరులన్నీ కార్పొరేట్లకు దోచిపెట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారు. దేశ ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడే వైద్య విద్యలో నీట్ పేపర్ లీకేజీ కావడం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని దేశ ప్రజల ఆరోగ్యం విద్య ప్రమాదంలో పడుతుందని అన్నారు నీట్ పరీక్షలు వికేంద్రీకరణ చేసి పనికిమాలిన ఎన్ టి ఏ ను రద్దుచేసి ప్రభుత్వ నడపాలని డిమాండ్ చేశారు 22 లక్షల మంది నీట్ పరీక్షలకు లక్షల రూపాయల ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకొని వైద్యవిద్యను అభ్యసించాలనే విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని అన్నారు. కేంద్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# స్టేడియం నిర్మాణంలో వల్లభనేని సేవలు శ్లాఘనీయం

● ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో వల్లభనేని బాబురావు సంతాప సభ..



**గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :** గురువారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు ఇటీవల మరణించిన స్టేడియం కమిటీ జీవిత సభ్యులు వల్లభనేని బాబురావు కి సంతాప సభను నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆం.ప్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు వల్లభనేని బాబురావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ టిడిపి పార్టీలో సామాన్య వ్యక్తిగా చేరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. గెలిచిన ఓడినా పార్టీకోసం కృషీ చేశారన్నారు. రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తి మా కుటుంబానికి కూడా అండగా ఉన్న వ్యక్తి వల్లభనేని బాబురావు.. స్టేడియం నిర్మాణంలో కాని పార్టీలో కాని ఆయన ముందుండి నడిపించినారన్నారు. అటువంటివారు మన మధ్య లేకపోవడం భాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కిలారపు రంగప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వల్లభనేని లక్ష్మి కృష్ణవరప్రసాద్, జీవిత సభ్యులు పిన్నమనేని సాంబశివరావు, పర్వతనేని ఆనంద్, పొట్లూరి వెంకట కృష్ణారావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, బొగ్గరపు తిరుపతయ్య, టిడిపి పార్టీ నేతలు జగన్మోహనరావు, లింగం ప్రసాద్, స్టేడియం సిబ్బంది, కోచెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపూరు శ్రీ సీతారామ దాసాంజనేయ ఆలయం వద్ద 76 వ హనుమజ్జయంతి ఉత్సవాలు

● శాంతి హోమాలు ప్రత్యేక పూజలు శుక్రవారం మహా అన్న సమారాధన





**హనుమాన్ జంక్షన్,మే 14 (వార్తాప్రభ) :** దశాబ్దాల చరిత్ర కల్గిన ఏపూరు నూజివీడు రైల్వే ఫ్లైఓవర్ వద్ద వేంచేసియున్న శ్రీ సీతారామ దాసాంజనేయస్వామివారి ఆలయ సన్నిధిలో పల్నాటి సత్యనారాయణ,చోడె వెంకయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 76వ హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల మూడవ రోజు గురువారం ఉదయం 9 గం.ల నుండి మహాశక్తివంతమైన ఏకాదశ మన్యసూక్తంతో ఆంజనేయస్వామివారికి మహాయజ్ఞము మరియు సాయంత్రం 7గం.ల నుండి భజన కార్యక్రమములు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి దేవాలయం వద్ద మహా అన్నసమారాదన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# 20,21, తేదీలల్లో బిజెపి శిక్షణా తరగతులు...



**పెనుగంచిప్రోలు, మే 14 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు నందు ఈ నెల మే 20, 21 బుధ,గురువారములలో ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో భారతీయ జనతా పార్టీ శిక్షణా తరగతులు నిర్వహించుటకు నిర్ణయిశీచడమైనది. ఇందులో భాగంగా స్థల పరిశీలనకు క్షేత్రస్థాయిలో జాతీయ మిర్చి బోర్డు మెంబర్, ఈ కార్యక్రమం ఇంచార్జ్ కొత్తూరు వెంకట సుబ్బారావు భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెనుగంచిప్రోలు మునేటి ఒడ్డున వున్న కంఠమనేని ఫంక్షన్ హాల్ నందు ఈ శిక్షణ తరగతులు నిర్వహించుటకు నిర్ణయించారు. అనంతరం అడ్డూరి శ్రీ రామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరికీ ప్రశిక్షణ ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలులో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరికీ ప్రశిక్షణ ఇచ్చే కార్యక్రమం కంఠమనేని ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఆపై స్థాయి కార్యకర్తలు పాల్గొంటారన్నారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతం పార్టీ విధానాలు పార్టీ చరిత్ర, కార్య పద్ధతి భవిష్యత్ ప్రణాళికకు సంబంధించిన 11 అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. దాదాపు జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు ఈ ప్రశిక్షణ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగ శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు కే నరసింహస్వామి పార్టీ కార్యకర్తలు అందరూ అడ్డూరి శ్రీరామ్ కె వెంకట సుబ్బారావుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు విజయవంతం



**విస్సన్నపేట,మే 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో గ్రామ సమస్యల పరిష్కార వేదికను చశీద్రుపట్ల గ్రామంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత ప్రజల పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజానీకం



**విస్సన్నపేట,మే 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ అధికారిణి కే లక్ష్మీ కళ్యాణికి రాజకీయ పార్టీల నాయకులు గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు వ్యాపారస్తులు పాన్ బ్రోకర్స్ అసోసియేషన్,విద్యాసంస్థల అధినేతలు మీడియా మిత్రులు జన్మదినోత్సవ ఉత్సవ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మార్వో చార్జి తీసుకున్న నాటి నుండి నేటి వరకు మండలంలో పలు సమస్యల పరిష్కారంలో చొరవ చూపడంతో ఆమె ఆదర్శమయ్యారు అని సర్వత్రా అనుకుంటున్నారు.

# శాశ్వత తాగునీటి పరిష్కారానికి శ్రీకారం

కీసర పంపింగ్ మెయిన్ పనులకు రూ.39.50 లక్షల నిధులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన



**నందిగామ,మే 14 (వార్తాప్రభ) :** స్థానిక రైతుపేట ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కీలక అడుగు పడింది. రూ.39 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కీసర పంపింగ్ మెయిన్ పనులను గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుపేట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులకు నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వివరించారు. పట్టణ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.



ది 14 5 2026 శాఖా గ్రంధాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంపులో భాగంగా డి. శ్యామ్ మాస్టారు రిటైర్డ్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం, విద్యార్థులు సెల్ ఫోన్ కి అలవాటు పడకుండా ఉండడం కోసం వారికి పేపర్ టాయ్స్ చేపించడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎంప్లాయ్, గ్రంధాలయ నిర్వాహకురాలు పి. శాంతి, పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

–గుడివాడ,మే 14 (వార్తాప్రభ) :

# సాక్షి పత్రికలో వచ్చిన తప్పుడు కథనాలపై తీవ్రంగా ఖండించిన.... ఫిషర్మెన్ సొసైటీ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్



**పెనమలూరు,మే 14 (వార్తాప్రభ) :** అది సాక్షి కాదు యాక్ ఛీ తీవ్రంగా మండిపడ్డ ఫిషర్మెన్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్. పెనమలూరు లోని ఆఫ్కాఫ్ కార్యాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు మైలా వసంతరావుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడిన చైర్మన్ యాటగిరి రాం ప్రసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ కోవర్ట్ కుక్కల సమాచారంతో తప్పుడు వార్తలు రాస్తున్నారు. సాక్షి తప్పుడు రాతలకు భయపడను, వైసీపీ కోవర్టులైన కొన్ని కుక్కలు ఇచ్చిన మోసపూరిత సమాచారంతో సాక్షి పత్రికలో నాపై తప్పుడు వార్త ప్రచురించారు. ఆ వార్త రాసే వాడికి బుద్ధీ, జ్ఞానం ఉండి ఉంటే నా నుంచి వివరణ తీసుకునేవాడు అని మండిపడ్డారు. అలా చేయక పోవడం వల్ల సాక్షి పత్రిక యాక్ ఛీ పత్రికగా మారింది అని ఆరోపించారు, ఇలాంటి వార్తలకు భయపడే వాడిని కాదు దమ్ముంటే సాక్షి యాజమాన్యం బహిరంగ చర్చకు రావాలని.. లేదంటే పిలిస్తే వారి కార్యాలయాని కైనా వస్తానని ఛాలెంజ్ విసిరారు. ప్రజల మద్దతుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో పోరాటం చేసి 5 సంవత్సరాల జగన్ విధ్వంస పాలనకు చరమగీతం పాడి కూటమి సర్కార్ ఏర్పడిన సంగతి సాక్షి యాజమాన్యం గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అవాస్తవాలు, అసత్యాలతో కూడిన రాతలు రాస్తున్న సాక్షి పత్రిక, ఛానల్ కూడా పతనం కాక తప్పదన్నారు. 4 లక్షల జీతానికి 5 లక్షల లంచమా మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు అమలు అయ్యేందుకు.. లబ్దిదారులందరికీ లబ్ది చేకూరేందుకు.. పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి, నోటిఫికేషన్ జారీ చేసి కొంత మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా 48 పోస్టులు భర్తీ చేశాం, ఒక్కొక్కరికి నెలకు రూ 37వేల 500లు చొప్పున 11నెలలకు రూ 4లక్షల 12వేల 500లు చెల్లిస్తున్నామని తెలిపారు. అయితే సాక్షిలో ఒక్కో అభ్యర్థి నుంచి 3 లక్షల నుంచి 5 లక్షల వరకు వసూలు చేసినట్లు రాయడం చూస్తే వారి జ్ఞానం ఏ పాటిదో ఇట్టే అర్థమౌతుంది, రాసే వాడికి బుద్ధి లేకున్నా, యాజమాన్యం ఎలా ప్రచురించిందో వారికే అర్థం కావాలన్నారు. సొసైటీ మరియు ఎంసీ జనరల్ బాడీ సమావేశానికి తేడా తెలియకుండా వార్తలు రాయడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే తమ కుటుంబాలు సంక్షేమంగా ఉంటాయని.. ప్రతి మత్స్యకారుడికి తెలుసు, మత్స్యకారుల్లో చీలిక తేవాలని ఎవరైనా ప్రయత్నిస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కొన్ని కుక్కలు తప్పుడు సమాచారం సాక్షి రిపోర్టర్ కు ఇస్తే.. ఆ రిపోర్టర్ వాస్తవాలు తీసుకోకుండా రాస్తాడు,వార్తలు రాసేటప్పుడు. పూర్తి స్థాయిలో తెలుసుకొని రాయాలి, ఇష్టం వచ్చినట్లు రాతలు రాస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మత్స్యకారుల కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టింది. గత ప్రభుత్వం బెస్త సామాజిక వర్గానికి ఆఫ్కాఫ్ చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రాగానే,రాయలసీమలో బెస్త సామాజిక వర్గం జనాభా అధికంగా ఉంది అని గుర్తించి,నాకు ఆఫ్కాఫ్ చైర్మన్ పదవిని కేటాయించారు అన్నారు. చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ , కొల్లు రవీంద్ర సహకారంతో 5 ఏళ్ల పాటు చైర్మన్ గా నేనే కొనసాగుతానని స్పష్టం చేశారు.

# కూల్చింది గోరంత.. వదిలింది కొండంత

## రెవెన్యూ అధికారుల వెనకడుగు వెనుక ఆంతర్యమేమిటి?

## కూల్చివేతల్లోనూ 'కొసరు' రాజకీయాలేనా?


ముందు ఇలా

**జగద్గిరిగుట్ట,మే 14 (వార్తాప్రభ) :** ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కయ్యారా? వార్తా కథనాలకు స్పందించి కూల్చివేతలకు వచ్చినట్లు నటిస్తూ, సాక్ష్యాధారాలను తుడిచేసే ప్రయత్నం చేస్తున్నారా? అంటే జగద్గిరిగుట్ట పరిధిలోని సర్వే నంబర్ 348/1 లో జరుగుతున్న పరిణామాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. విలువైన ప్రభుత్వ భూమి కబ్జాపై నిన్న వార్తలు వెలువడటంతో రంగంలోకి దిగిన రెవెన్యూ యంత్రాంగం, ఆ కూల్చివేతలను కేవలం 'తూతూమంత్రంగా' సాగించి వెనుదిరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**కూల్చివేతలు 'కొసరు' మాత్రమే.. అసలు కథ అలాగే ఉంది!..** వార్తా కథనాల ఒత్తిడితో జెసిబితో వచ్చిన అధికారులు, అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేయాల్సింది పోయి, కేవలం బ్లూ రూఫ్ షీట్లను కొంత మేర వంచి, ఒకట్రెండు గోడలను మాత్రమే కూల్చి వెనుదిరిగారు (చిత్రంలో చూపినట్లు). అసలు అక్రమ నిర్మాణం అలాగే ఉంది. అధికారులు ఎందుకు కొసరు వదిలేశారన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. "నిన్న రాసిన వార్త కథనానికి అధికారులు మొత్తం తీయకుండా కొసరు ఎందుకు ఉంచడం?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఉచిత సలహాలు.. కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న యంత్రాంగం?..** ఈ మెంత్తం వ్యవహారం వెనుక రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు బలమైన ఆరోపణలు వస్తున్నాయి. "అధికారులు వస్తున్నారు, కొంచెం కొంచెం కూలుస్తున్నారు, కొసరు వదిలేస్తున్నారు" అంటే, అధికారులు వెళ్లిన వెంటనే మరల చుట్టుపరదాలు (గ్రీన్ నెట్) కట్టుకొని నిర్మాణం పూర్తి చేయొచ్చని సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కబ్జాదారులకు ఉచిత సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఉద్యోగి మాట మేరకే అధికారులు ఇలా మొత్తం కూల్చకుండా సగం మాత్రమే కూలుస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇది ప్రభుత్వ భూమిని కాపాడటం కాదు, కబ్జాదారులకు మరో అవకాశం ఇవ్వడమేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**క్రిమినల్ కేసులు ఏవి? అధికారుల భయానికి కారణమేమిటి?..** ప్రభుత్వ భూమిని కాపాడటానికి వచ్చిన అధికారులను ఎవరైనా అడ్డుకుంటే, వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కానీ, ఇక్కడ సీన్ రివర్స్‌లో ఉంది. అక్రమార్కులు అడ్డుకోగానే అధికారులు తూతూ మంత్రంగా కూల్చివేసి, భయపడి వెనుతిరుగుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఆ అక్రమార్కుల వెనుక ఉన్న రాజకీయ శక్తి ఏమిటి? అధికారులకు అంత భయమెందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడటంలో విఫలమవుతున్న అధికారులు, కబ్జాదారులకు పరరోక్షంగా సహకరిస్తున్నారని స్పష్టమవుతోంది.

**కలెక్టర్, కమిషనర్ స్పందించాలి.. హైడ్రా దృష్టికి వెళ్లకుండానే చర్యలు?..**
ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత ఉన్నతాధికారులు నిద్రమత్తు వదిలి, జగద్గిరిగుట్ట సర్వే నంబర్ 348/1 లోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కట్టుకున్న అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేయాలి. కబ్జాదారులకు పరదాలు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వకుండా, పునాదుల నుండి నిర్మాణాన్ని తొలగించాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై మరియు కబ్జాదారులకు సహకరిస్తున్న సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. కొత్తగా ఏర్పాటైన హైడ్రా కమిషనర్ దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్లి, మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. లేనిపక్షంలో, అక్రమార్కుల అరాచకాలు మరింత పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.


కూల్చిన తర్వాత ఇలా కొసరు వదిలేసి

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## –రైతు అభివృద్దే దేశాభివృద్ధి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు/ఏలూరు,మే 14 (వార్తాప్రభ) :** నూజివీడు మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో నూజివీడు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన నూజివీడు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణ చేపట్టిందన్నారు. మరి ముఖ్యంగా రైతుల నుండి ధాన్యం కొన్న 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తుందని అన్నారు. మరియు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వ్యవసాయ అభివృద్ధికి రూ.20వేలు ఆర్థిక సహాయం మరియు మత్స్య శాఖ అభివృద్ధికి వేట నిషేధిత సమయంలో రూ.20వేలు ఆర్థిక సహాయం మరియు మొక్కజొన్న, పామాయిల్, మామిడి,తదితర అర్టికల్చర్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అనేక సంస్కరణ చేపట్టి,కూటమి ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి ఎంతో తోడ్పాటుని ఇస్తుందన్నారు. అంతేకాక కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కోకో మామిడి మరియు ఇతర వాణిజ్య పంటలకు గత ప్రభుత్వం కన్నా గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించిందన్నారు. మరియు విద్యుత్ రాయితీ వ్యవసాయ పనిముట్లు రోటవేటర్,ఇతర వ్యవసాయ పరికరాలు, మరియు డ్రిప్ ఇరిగేషన్ మరియు మామిడి కవర్లు ఉచిత పంపిణీ, రూపాయికి మామిడి కవర్లు మరియు ఎస్టీ, బీసీ,లను ఆదుకోవడానికి వ్యవసాయ రంగంలో అనేక సబ్సిడీలు రూపొందించి,ఆర్థికంగా ఆదుకుని, సామాజిక వర్గాన్ని మరియు వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్న కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సుమారు రూ.30 కోట్లతో ప్రణాళిక రూపొందించామని త్వరలో దానిని అభివృద్ధి చేస్తామని అన్నారు.మార్కెట్ యార్డ్ కొత్త షాపింగ్ మాల్స్ మరియు స్టోరేజ్ గోడౌన్స్, మామిడి రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా అవగాహన సదస్సులు, మరియు కొత్త వంగడాల పరిచయం, విదేశీ మార్కెట్ అవగాహన, ప్రభుత్వం ద్వారా కల్పించి త్వరలో రైతులను ఆర్థికంగా ఆదుకొని బలపరుస్తామని అన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి మరియు మార్కెట్ పరిధిలో ఉన్న రైతులు మరియు రైతులు పండించే పంటలకు వారికి కావలసిన మౌలిక వసతులు, సస్యరక్షణ చర్యలు,ఎరువులు, మార్కెట్ యార్డ్ కావలసిన వసతులు,ఏర్పాట్లలో చైర్పర్సన్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతుల యొక్క సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి, తోడ్పడాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎండిఓ కంబాల జోగేశ్వరరావు



**హనుమాన్ జంక్షన్,మే 14 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం.డి ఓ, కంబాల జోగేశ్వరరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించబడుతున్న ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సమక్షంలో సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తారని తెలిపారు. బాపులపాడు మండలంలోని మండల కేంద్రమైన బాపులపాడుతో పాటు బొమ్ములూరు, కొయ్యూరు మరియు శేరినరసన్నపాలెం గ్రామాల ప్రజల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేసే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు రేషన్,పెన్షన్, హౌసింగ్ సంబంధించిన ఇబ్బందులు,రోడ్లు,డ్రైనేజీ, వీధి దీపాలు, వ్యవసాయం, నీటిపారుదల సమస్యలు, ప్రభుత్వ సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు & సూచనలు ఇవ్వాలని అన్నారు.తక్షణ స్పందనతో పాటు స్పష్టమైన పరిష్కార మార్గాలు సూచించబడతాయని తెలిపారు. బాపులపాడు మండల పరిధిలోని ఎన్డీయే కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు మరియు అభిమానులు ప్రతిఒక్కరు పాల్గొని సమిష్టిగా కృషి చేసి ఆయా గ్రామాల ప్రజల భాగస్వామ్యంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం డి ఓ విజ్ఞప్తి చేశారు.

# కుంటముక్కలలో ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**జి.కొండూరు,మే 14 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించడం జరుగుతోందని, దీనిలో భాగంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ గురువారం తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు.ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వినతిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్ కు నోటీసులు

- కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు
- జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్



**హైదరాబాద్,మే 14 (వార్తాప్రభ) :** ఫార్ములా ఈ–కార్ రేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావులకు సమన్లు జారీ అయ్యాయి. జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు అందులో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ–కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# దివ్యాంగుల జాతీయ స్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో ఏపీ ఘనత.. విజేతలను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

- సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి టీం
- ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ లో ఫిబ్రవరి 25 నుండి 28వ తేదీ వరకు జరిగిన దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణం సాధించిన పురుషుల జట్టు
- ఆంధ్రప్రదేశ్ పురుషులు మరియు మహిళల జట్లను సత్కరించి, అభినందించిన మంత్రి కందుల దుర్గేష్





**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ లో ఫిబ్రవరి 25 నుండి 28వ తేదీ వరకు జరిగిన దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో సంబంధిత టీం మంత్రి కందుల దుర్గేష్ ను వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని పేషీలో గురువారం కలిసింది. పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ౖాఇూ్మాు )వారి ఆధ్వర్యంలో 5 సంవత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఛాంపియన్ షిప్ గా నిలిచిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పురుషులు మరియు మహిళల జట్లను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ౖాఇూ్మాు ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైకల్యాన్ని జయించి, క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్న క్రీడాకారుల కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బోడపాటి శివదత్, ఇతర అసోసియేషన్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ తమను వెన్నుతట్టి ప్రోత్సహించినందుకు శివదత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పీఎం సూర్యఘర్‌లో ప్రగతి కనిపించాల్సిందే

- ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహణ
- సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలి
- పీఎం కుసుమ్ పథకంపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 14 (వార్తాప్రభ) :** పీఎం సూర్యఘర్ పథకం అమల్లో స్పష్టమైన పురోగతి కనిపించాల్సిందేనని, ప్రతివారం సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. మండలాలు, డివిజన్లు, నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షించారు. జనరల్ కేటగిరీలో ఇప్పటివరకు 44,292 దరఖాస్తులు వచ్చాయని.. వీటిలో 44,256 దరఖాస్తులకు సంబంధించి సాంకేతిక సాధ్యత పరిశీలన పారదర్శకంగా నిర్వహించి, 37,716 దరఖాస్తులకు వెండర్లతో మ్యాప్ చేశామని, వీటిలో 6,228 దరఖాస్తులకు సంబంధించి సింక్రనైజ్డ్ పూర్తయినట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంబంధించి రూఫ్ టాప్ ఇన్‌స్టలేషన్‌కు 35,445 మందిని తొలిదశలో గుర్తించి, దాదాపు 5 వేల ఇన్‌స్టలేషన్లు అయినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంతి ఇంధన భద్రత, పొదుపునకు ప్రాధాన్యమిస్తున్నారని, ఈ నేపథ్యంలో పీఎం సూర్యఘర్ పథకాన్ని వడివడిగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయాలని, స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సౌర విద్యుత్ ప్రయోజనాలు చేరవేర్చే పీఎం కుసుమ్ పథకంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి పథకం అమల్లో స్పష్టమైన పురోగతి సాధించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ యు.హనుమయ్య, ఈఈలు శ్రీనివాసరావు, ఏడుకొండలుతో పాటు కోసోల్ ఎనర్జీ, ఎకో రన్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో భారత్-అమెరికా బంధం బలోపేతం: మంత్రి కందుల దుర్గేష్

- ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ తో 'యూఎస్-ఇండియా స్ట్రాటెజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ
- రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు -- అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడి
- ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే ప్రక్రియలో ఇటువంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని మంత్రి దుర్గేష్ ప్రకటన
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ
- భారత్-అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేష్ కి ప్రత్యేక పుస్తకం అందజేత



**అమరావతి,మే 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇందులో భాగంగా భారత్ మరియు అమెరికా దేశాల మధ్య పర్యాటక బంధాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న యూఎస్–ఇండియా స్ట్రాటెజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ ప్రతినిధులు గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక అభివృద్ధి కోసం మంత్రి కందుల దుర్గేష్ తీసుకువచ్చిన నూతన సంస్కరణలు, పాలసీలను ఈ సందర్భంగా ప్రతినిధి బృందం ప్రశంసించింది. ఈ పురోగతిని అమెరికాలోని ప్రముఖ ఇన్వెస్టర్లకు వివరించి, ఏపీకి పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. గత 75 ఏళ్లుగా భారత్–అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న దౌత్య, వాణిజ్య బంధం మరియు సాధించిన విజయాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని మంత్రి దుర్గేష్ కి బహూకరించారు.ఇరు దేశాల మధ్య పర్యాటక రాకపోకలను పెంచడం, సాంస్కృతిక మార్పిడి మరియు హాస్పిటాలిటీ రంగంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడంపై ఈ సమావేశంలో చర్చించారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రతినిధులకు వివరించిన మంత్రి దుర్గేష్ విదేశీ పెట్టుబడులకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే ప్రక్రియలో ఇటువంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. మంత్రి దుర్గేష్ ను కలిసిన వారిలో యూఎస్–ఇండియా స్ట్రాటెజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ సీనియర్ డైరెక్టర్ ఆస్టిక్ సిన్హా, టూరిజం అండ్ హాస్పిటాలిటీ వింగ్ హెడ్ దివ్ దృష్టి సింగ్ ఉన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# మీ సేవా కేంద్రాలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక లిఅక్రమాలకు పాల్పడితే లైసెన్సులు రద్దు!

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.
- ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు చేపట్టే అవకాశం




**కుత్బుల్లాపూర్ మే, 14, (వార్తాప్రభ) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే సేవలు అందించాలని, నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని మీ సేవా కేంద్రాలు తమ లావాదేవీల విషయంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

**అక్రమ కార్యకలాపాలపై నిఘా** కొన్ని మీ సేవా కేంద్రాలు అనధికారికంగా సర్టిఫికెట్ల దరఖాస్తులు చేయడం, ఆధార్ కార్డుల చిరునామాలను నిబంధనలకు విరుద్ధంగా మార్చడం, కుల ధృవీకరణ పత్రాల జారీలో తారుమార్లు చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఇటువంటి కార్యకలాపాలను అత్యంత తీవ్రంగా పరిగణిస్తామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

**ఆకస్మిక తనిఖీలు – లైసెన్సుల రద్దు**
మీ సేవా కేంద్రాల పనితీరును పర్యవేక్షించేందుకు రెవెన్యూ అధికారులు ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు మరియు దాడులు నిర్వహించవచ్చని కలెక్టర్ కార్యాలయం వెల్లడించింది.
లి లినిర్వహణ నిలిపివేత:లి తనిఖీల్లో ఏవైనా అక్రమ లేదా అనధికారిక కార్యకలాపాలు గుర్తించిన పక్షంలో, సంబంధిత మీ సేవా కేంద్రాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవడంతో పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుంది.
**కఠిన చర్యలు:** నిబంధనలు మీరిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు, నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అదనంగా వసూలు చేయవద్దని సూచించారు.

# టియుడబ్ల్యూజే ఐజేయు మహాసభలను జయప్రదం చేయండి

**పోస్టర్ ఆవిష్కరించిన మహాసభ కమిటీ సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం, కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఈ నెల 24న జరగనున్న టియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఐజేయు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరి రామారావు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రింట్ ఁ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జర్నలిస్ట్ లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యెర్రా ఈశ్వర్, ఎర్రుల సుధాకర్, బాపట్ల మురళి, భాస్కర్, షేక్ జానీ, బండ్ల వెంకట్, ఆర్ఎస్ రామానుజం, గుణ సురేష్, దశరద్ రజ్వా, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలది సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం

- కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ బాబు
- మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్లు
- తుమ్మల రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కూకట్ పల్లి,మే 14(వార్తాప్రభ):** నిరుపేదల కోసం, నిరు పేద రైతుల అభ్యున్నతికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్ల పూర్తి చేసుకోవడం హర్షనీయమని వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు అన్నారు.గురువారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన రాజకీయ ప్రస్థానం అంతా రైతుల అభ్యున్నతికి, నిరుపేదల సంక్షేమం కోసమే సాగుతుందన్నారు.తన కలల మానస పుత్రిక సీతారామ ప్రాజెక్టు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో కొన్ని లక్షల ఏకరాల భూమి సస్యాశామలం ఆవుతుందని, రైతు ఆనందమే దేశానికి ఆయుష్షు అని నమ్మే నిజమైన ప్రజా నాయకుడు తుమ్మల నాగేశ్వర్ రావు అనడంలో సందేహం లేదన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో నిరుపేదల ఆకలి తీర్చడం కోసం, రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం గా ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణా రాజకీయాల్లో ఆయనది తనదైన ప్రత్యేక ముద్ర కనిపిస్తుందన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారని,మరెన్నో పదవులకు వన్నె తెచ్చారన్నారు. కేవలం ఖమ్మం జిల్లాకే కాకుండా రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా 40 ఏళ్ల మైలు ని చేరుకోవడం ఆయన నిస్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

# ప్రజాసేవకు కొత్త బాధ్యతలు!!

- ప్రభుత్వ సలహాదారుగా వి.హెచ్.
- హనుమంతరావు సేవలు రాష్ట్రానికి దిక్సూచి
- మరింత సేవాభావంతో ముందుకు సాగాలి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా నియమితులై గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో విశేష అనుభవం కలిగిన ఆయనకు ఈ బాధ్యతలు రావడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఆయన మరింత సమర్థంగా సేవలందించాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఆయనకు ఉన్న అనుభవం యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సూచనలు మరింత బలాన్నిస్తాయని తెలిపారు. సమాజానికి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రగతికి ఆయన సేవలు మరింత దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కూడా ఆయన నాయకత్వం దోహదం చేస్తుందని తెలిపారు.

# రామగుండంలో ఆరోగ్య సమీక్ష!!

- ఎన్‌సీడీ స్క్రీనింగ్ వేగవంతం
- బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్
- గర్భిణీలకు పూర్తి పరీక్షలు టిబి నిర్ధారణకు చర్యలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 14 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థ సమావేశ హాలులో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌సీడీ స్క్రీనింగ్ రెండవ దశను వేగంగా పూర్తి చేసి, ఆన్‌లైన్ ఎంట్రీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇవ్వాలని, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో ఓపెన్ వైయల్ పాలసీని పాటించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు నాలుగు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రలు అందించాలని తెలిపారు. పట్టణ ప్రాంత గర్భిణీలు రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవలు పొందేలా ప్రోత్సహించాలని, ఇందులో సూపర్వైజర్ల పాత్ర కీలకమని అన్నారు. హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ప్రతి నెల ఆరోగ్య సేవల వివరాలను తప్పులు లేకుండా అప్లోడ్ చేయాలని సూచించారు. టిబి నిర్ధారణ కోసం నిక్షయ్ శివిర్ ఫేజ్–2లో కఫ పరీక్షలు, ఛాతీ ఎక్స్‌రేలు నిర్వహించి, మందులు అందించాలని ఆదేశించారు. వడదెబ్బ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు, కోఆర్డినేటర్లు, వైద్యులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు పెద్ద వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి.

- శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 41 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.15,37,500 విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరంగా నిలుస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని పేర్కొన్నారు.ఆసుపత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వందలాది కుటుంబాలు సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా లబ్ధి పొందాయని వెల్లడించారు.ప్రస్తుతం అందుతున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచేలా త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తానని గాంధీ తెలిపారు.ఆర్థిక సహాయం పెరిగితే పేద ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.వైద్య చికిత్స కోసం సహాయం అందించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, చంద్రమోహన్ సాగర్, నవీన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విశ్వకర్మల సమస్యలు తెలియజేస్తా..

- మారోజు సోమాచారి.



**జవహర్ నగర్,మే14:(వార్తా ప్రభ)**నేటికీ ఏండ్లు గడుస్తున్నాపెండింగ్లో ఉన్న విశ్వకర్మల సామిల్ పర్మిషన్లు విశ్వకర్మలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛను ఇవ్వాలి. గోల్డ్ స్మిత్ లకు బంగారం రేటు ఆకాశాన్ని అందిన వేళ వారికి ఉపాధి కల్పించాలి. విశ్వకర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి. ప్రొఫెసర్ జయశంకర్ ను జాతి పిత గా ప్రకటించాలి. స్వరాష్ట్రం కోసం జరిగిన. తెలంగాణ ఉద్యమంలో ముందు వరసలో నిలబడే పోరాడిన త్యాగాల సమాజమైనటువంటి విశ్వబ్రాహ్మణ సమాజం. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని స్థాపించిన మారోజు వీరన్న కు పురుడు పోసిన త్యాగాల సమాజం. ఎక్కడ తెలంగాణ ఉద్యమం ఆగిపోతుందో తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తులో ఆంధ్ర పాలకుల చేతిలో నలిగిపోతాయో తెలంగాణ రాష్ట్రం రాకుండా పోతుందేమో, అని తెలంగాణ ఉద్యమానికి తొలి కాగాడై నిలిచిన ఉద్యమ అగ్ని కనీక శ్రీకాంత్ చారి కి జన్మనిచ్చిన త్యాగాల సమాజం విశ్వబ్రాహ్మణ సమాజం, జన్మంతం బ్రహ్మచారిగా, ఉంటూ ఎలాంటి స్వార్థం లేకుండా తెలంగాణాకు ఉద్యమానికి వెన్ను దండూగ నిలిచిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ త్యాగాల సమాజమైనటువంటి విశ్వబ్రాహ్మణ సమాజం పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన, ఏ సమస్యలు అయితే తీరుతాయని పోరాడినామే, ఆ సమస్యలన్నీ యధావిధిగానే ఆంధ్ర పాలకుల హయాంలో ఉన్న మాదిరిగానే ఉన్నాయి కాబట్టి అతి తొందరలోనే కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ను కేటాయించాలని, మరియు నేటికీ ఏండ్లు గడుస్తున్న విశ్వకర్మ సామిల్ చక్రాలు ఇంకా తిరగడం లేదు, పర్మిషన్లు కూడా రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నటువంటి విశ్వకర్మల సామిల్ సమస్యలను, సోదర కులాలకు ఏ విధంగానైతే చేయుత పథకాన్ని వర్తింపజేసి 50 ఏళ్లకేవృద్యాప పింఛను ప్రభుత్వంఇస్తున్నాందో, విశ్వబ్రాహ్మణుల కుడా. చేయుత పతకాన్ని వర్తింపచేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డిని కలుస్తామని విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మారోజు సోమాచారిఓ ప్రకటనలో తెలిపారు.

# బాలల భద్రమైన భవితకు కిశోరి వికాసం

- ఈ నెల 1 నుంచి జూన్ 11 వరకు ప్రత్యేక కార్యక్రమాలు - కౌమార బాలబాలికల సాధికారత దిశగా పయనం
- కెరీర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి, సైబర్ భద్రతపైనా అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌమార దశలోని బాలబాలికల సమగ్ర అభివృద్ధి, భద్రత, ఆత్మవిశ్వాసం, విద్య, ఆరోగ్య అవగాహన తదితరాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కిశోరి వికాసంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ నెల 1 నుంచి జూన్ 11 వరకు జరిగే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్యం, విద్య, పోలీస్, నైపుణ్యాభివృద్ధి, యువజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖలు కూడా భాగస్వాములు కావాలని.. కమ్యూనిటీ హాళ్లు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల్లో మంగళ, శుక్రవారాల్లో ఉదయం, సాయంత్రం కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.


వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణా శిబిరాలు.

**విద్యార్థుల చేతిరాతకు మెరుగులు**






**దుండిగల్, మే 14, (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చేపట్టిన 'పి.ఎం శ్రీ' పథకంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ ఏడాది నుండి వేసవి శిక్షణా శిబిరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దుండిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సాగుతున్న ఈ శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.
**ఉచిత చేతిరాత శిక్షణ** ఈ శిబిరంలో భాగంగా జగద్గిరిగుట్టకు చెందిన జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉచిత 'ల్యూసిడా' చేతిరాత శిక్షణను నిర్వహించారు. అకాడెమీ డైరెక్టర్ వంపు మల్లయ్య నేతృత్వంలో విద్యార్థులకు అందమైన చేతిరాతపై ప్రత్యేక మెలకువలు నేర్పించారు. ఐదవ రోజు శిక్షణ ముగిసే సమయానికి విద్యార్థులు అద్భుతమైన చేతిరాతను ప్రదర్శించి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆశ్చర్యపరిచారు.
**అధికారుల అభినందనలు**పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడెమీ వారు ముందుకు వచ్చి ఉచితంగా శిక్షణ ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని, వారు చక్కని ల్యూసిడా చేతిరాతను నేర్చుకోగలిగారని కొనియాడారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వంపు మల్లయ్యను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గురువారం నిర్వహించిన ఈ శిక్షణ ముగింపు సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న కొత్త చేతిరాత నైపుణ్యాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

## గృహ గణన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జోనల్ కమిషనర్



**కుత్బుల్లాపూర్, మే 14, (వార్తాప్రభ) :** జనగణన–2027 మొదటి దశలో భాగంగా జరుగుతున్న గృహ గణన పనులను కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గణేశ్ నగర్, రిడ్జ్ టవర్ అపార్ట్‌మెంట్స్, పద్మ నగర్ ఫేజ్–1 మరియు సుదర్శన్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో పర్యటించి, సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.
**డిజిటల్ పద్ధతిలో ఖచ్చితత్వం అవసరం**
ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఈసారి జనగణన ప్రక్రియ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతున్నందున, మొబైల్ యాప్‌లో వివరాల నమోదు సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు.
**ప్రశ్నావళి:** ప్రభుత్వం నిర్దేశించిన 33 రకాల ప్రశ్నలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.
**గోప్యత:** ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని అధికారులకు సూచించారు.
**డేటా ధృవీకరణ:** ఇప్పటికే ఆన్‌లైన్‌లో తమ వివరాలను తామే నమోదు చేసుకున్న (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కుటుంబాల సమాచారాన్ని సిస్టమ్‌లో సరిచూసుకోవాలని తెలిపారు.
**దేశాభివృద్ధికి జనగణన కీలకం**అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనగణన ఒక కీలకమైన పునాది అని పేర్కొన్నారు. సర్వేను మరింత వేగవంతం చేయాలని, సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే సూపర్‌వైజర్లు తక్షణమే స్పందించి పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. నిర్ణీత గడువులోగా వంద శాతం గణన పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో చార్జి సెన్సస్ ఆఫీసర్ మరియు ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, అడిషనల్ చార్జి సెన్సస్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.